

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం

08 మే 2025 పేజీలు : 08


# పెన్నా డెల్టాకు నీటి విడుదల

ఆయకట్టు రైతును అన్ని విధాల ఆదుకుంటాం

- అవసరాన్ని బట్టి నీటి పెంపు
- ఉగ్రవాదాన్ని సంకటితంగా ఎదుర్కోవాలి
- ప్రాజెక్టు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :**

పెన్నా డెల్టా ఆయకట్టు రైతాంగ సాగునీటి అవసరాలతోపాటు తాగునీరు అందించేందుకు నీటి విడుదల చేపట్టామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. సోమశిల జలాశయానికి బుధవారం మంత్రి ఆనం విచ్చేశారు. ఉత్తర కాలువ వద్ద అధికారులతో కలిసి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు ఆనం నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెన్నా డెల్టాకు రెండో పంట రబీకి పవర్ ప్లాంట్ ద్వారా నీటి విడుదల చేపట్టామన్నారు. జిల్లా రైతాంగ అవసరాల దృష్ట్యా నీటి సరఫరా మరింత పెరుగుతుందని తెలిపారు. రెండో పంటకు జలాశయం నుండి సాగునీరు ఇచ్చిన చరిత్ర తమ కూటమి ప్రభుత్వానిదన్నారు. ప్రస్తుతం తొలిగా 1200 క్యూసెక్కుల నీటిని విడుదల చేపట్టామని తెలిపారు. ఈ నీటి విడుదలతో సాగు, తాగునీటి అవసరాలు తీరుతాయన్నారు. సోమశిల జలాశయాలను వృధాగా కాకుండా పొదుపుగా నీటి వాడకం చేపట్టాలని రైతాంగాన్ని కోరారు. అధికారులు సైతం ఈ కార్యక్రమంపై సమగ్ర పర్యవేక్షణ, నియంత్రణ జరపాలన్నారు. సోమశిల జలాశయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఇప్పటికే నిధులు కేటాయింపులు జరిగాయని, పనులు కూడా వివిధ దశలో నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రధాన కాలువలు, ఉపకాలవల్లో పూడికతీత పనులు జరిగి ఉన్నాయని చివరి ఆయకట్టుకు నీరు అందించడమే తమ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. కండలేరు రిజర్వాయర్ నుండి గూడూరు, వెంకటగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, నగరి ప్రాంతాలకు నీటి సరఫరా ఉంటుందని తెలిపారు. కలవాయి మండలంలో దక్షిణ కాలువ కింద ఉన్న

- 2లో

## ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు.. స్టేడియంలు నిర్మిస్తాం

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అఖిల భారత ఇంటర్ యూనివర్శిటీ పురుషుల సాఫ్ట్‌బాల్ పోటీల లీగ్ దశను రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్‌రెడ్డి బుధవారం ఘనంగా ప్రారంభించారు. వర్సిటీ ప్రాంగణానికి వచ్చిన మంత్రిని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. క్రీడల అభివృద్ధిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఆధునిక సదుపాయాలతో కూడిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, స్టేడియంలు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధమయ్యాయని, త్వరలో వాటిని కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. క్రీడాకారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు.

గతంలో 2 శాతంగా ఉన్న క్రీడల కోటాను

-మిగతా 2లో

## భౌతిక ఆధారాలు సేకరణలో శాస్త్రీయ పద్ధతులు అవలంబించాలి

-- జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెల్లడి --



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు ఫోరెన్సిక్ సైన్స్ ఎవిడెన్స్ మేనేజ్మెంట్‌పై జిల్లాలో పని చేస్తున్న దర్యాప్తు అధికారులకు, ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిందితులు శిక్షింపబడుటలో నేర స్థలం నుండి శాస్త్రీయ పద్ధతిలో ఆధారాల సేకరణే

-మిగతా 2లో

## రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయండి

- జేసీ కార్తీక్



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :**

జిల్లాలో రీసర్వేను వేగవంతంగా పూర్తి చేయాలని సర్వే సందర్భంగా గుర్తించిన అంశాలపై వేగవంతమైన చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ రెవెన్యూ అధికారులకు సూచించారు. బుధవారం నెల్లూరు తిక్కన ప్రాంగణంలో కందుకూరు, కావలి రెవెన్యూ డివిజన్ పరిధిల్లోని తహసిల్దార్లతో రీ సర్వే, డిజిటలైజేషన్, నోషనల్ ఖాతాలు, నీటి తీరువా పన్ను

-మిగతా 2లో

# టీటీడీ బోర్డు సమావేశంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించరాదని తిరుమల తిరుపతి ఆలయ పాలక మండలి తీర్మానించింది. టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు ఆధ్వర్యంలో బుధవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో టీటీడీ ధర్మకర్తల మండలి సమావేశంలో టీటీడీ సభ్యురాలు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. గతంలో తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఆంధ్రప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ)కు చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకోగా.. ప్రస్తుతం ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588-ఏలో ఉన్న టీటీడీకి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏ బదలాయింపునకు టీటీడీ బోర్డు ఆమోదం తెలిపింది. అలాగే తిరుపతి రూరల్‌లోని సర్వే నెం.604లోని ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్‌లోని సర్వే నెంబర్ 588-ఏలోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని



ఏపీటీఏకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని టీటీడీ బోర్డు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అదేవిధంగా ఇతర ముఖ్యమైన అంశాలపై వారు చర్చించారు. సమావేశంలో బోర్డు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమావేశంలో టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్.వెంకయ్య చౌదరి, జెఈవో వీరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# భౌతిక ఆధారాలు సేకరణలో శాస్త్రీయ పద్ధతులు అవలంభించాలి




(మొదటి పేజీ తరువాయి)

క్రియాశీలకం అన్నారు. ఆధునిక నేరాలను ఆధునిక పద్ధతుల్లోనే ఎదుర్కోవాలన్నారు. విచారణ సాంకేతికతను సమర్ధంగా వినియోగించగలిగితేనే నేరస్థులను శాస్త్రీయంగా, చట్టపరంగా ఎదుర్కొనగలమన్నారు. అందుకే ఆధారాల నిర్వహణ శాస్త్రీయంగా జరగాలన్నారు. ప్రతి అధికారి తన బాధ్యతగా దీనిని తీసుకోవాలని చెప్పారు. విచారణాధికారులు తప్పనిసరిగా కొన్ని నియమాలను పాటించాలని, ఎటువంటి తప్పులు చేయకూడదని స్పష్టం చేశారు. ఉదయం లేచిన నుండి రాత్రి పడుకునే వరకు ప్రతి పోలీస్ అధికారికి ఏదో ఒక రూపంలో సవాలు ఎదురవుతూనే ఉంటుందని చెప్పారు. నేరం జరిగే తీరు ఆధారంగా కొన్ని క్లిష్టతరమైందిగా, మరికొన్ని సులభతరంగా ఛేదించే విధంగా ఉంటాయని, కానీ ఒక నేరం జరిగిన తీరును బట్టి అది ఏవిధంగా జరిగింది.. దానిని ఎవరు చేశారు.. నేరానికి దారి తీసిన అంశాలు మొదలైనవి తెలుసుకునేందుకు ప్రతి పోలీసు అధికారి సంపూర్ణ నిష్ణాతుడు కావాలని, సేకరించిన ఆధారాలను నిపుణుల పరీక్షలకు పంపే వరకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఒక నేర స్థలిని శాస్త్రీయంగా గుర్తించేందుకు, చట్టపరంగా ధృవీకరించేందుకు ఆధారాల సమీకరణ అత్యంత కీలకమని, నేర స్థలం నుండి ఆధారాలను సేక రించడం, వాటిని ప్యాకింగు చేయడం, సిరాలజీ, ఫోరెన్సిక్ ఫిజిక్స్, డీఎన్ఏ, టాక్సికాలజీ, రసాయన, నార్కోటిక్, సైబరు, ఆడియో, వీడియో పరీక్షలకు పంపడంలో మెళుకువలను ఫోరెన్సిక్ నిపుణులు దర్యాప్తు అధికారులకు వివరించారు. సైబర్ ఫోరెన్సిక్స్ విభాగంలో మొబైల్ ఫోన్ లొకేషన్లు, డేటా రికవరీ, సోషల్ మీడియా ఖాతాల విశ్లేషణ వంటి అంశాలపై శిక్షణ ఇచ్చారు. డిజిటల్ ఆధారాలు కూడా నిరూపణలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు (ఏ1) ఎలా విచారణలలో ఉపయోకంగా మారుతుందో, ఫేసియల్ రికగ్నిషన్, క్రైమ్ పెట్టన్ ఎనాలిసిస్, ప్రిడిక్టివ్ పోలీసింగ్ వంటి అంశాలపై చర్చించారు. ఫ్యూచర్ పోలీసింగ్ కోసం ఇవి తప్పనిసరి టూల్స్‌గా మారుతాయని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## రీ సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

వసూలు, సిటిజన్ సర్వీసెస్ తదితర రెవెన్యూ సంబంధిత విషయాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో రెండవ విడత ఎంపికైన గ్రామాల్లో రీసర్వే సక్రమంగా పూర్తి చేయాలని, ఇప్పటికే రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తలెత్తిన సమస్యలను పరిగణలోకి తీసుకుని మరింత జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. అదేవిధంగా రెవెన్యూ రికార్డులన్నింటినీ డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని, అందుకుగాను ముందుగా రెవెన్యూ కార్యాలయంలో అందుబాటులో ఉన్న రికార్డుల జాబితా తయారు చేయాలన్నారు. అలాగే నోషనల్ ఖాతాలను సాధారణ ఖాతాలుగా మార్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. నీటి తీరువా పన్ను వసూళ్లలో నిర్లక్ష్యం పనికిరాదని, రైతులు నీటి తీరువ పన్నును సక్రమంగా చెల్లిస్తేనే రైతులకు అందించే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంపికకు సులువుగా ఉంటుందన్నారు. ఆయకట్టు స్థిరీకరణ లెక్కింపుకు సైతం ప్రామాణికమవుతుందని రైతులకు అవగాహన కలిగించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల పౌర సేవలు పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయని, పౌర సేవలకు సంబంధించి ఆయా లబ్ధిదారులకు నేరుగా ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారన్నారు. పదే పదే ఒకే ప్రాంతం ప్రజల నుండి అసంతృప్తి వ్యక్తమవుతుంటే, ఆయా పౌర సేవలు అందించే బాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా తగు జాగ్రత్తలు వహించాలన్నారు. సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, డీఆర్వో ఉదయభాస్కరరావు, కావలి ఆర్డీఓ వంశీకృష్ణ, సర్వే ఏడీ నాగశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వీపీఆర్ సహకారంతోనే మాకు మైనింగ్ అనుమతులు

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** వెంకటగిరి రాజాలకు చెందిన మైనింగ్ ప్రధాన గనికి సంబంధించి అనుమతులు ఇవ్వడంలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తమవంతు సహకారం అందించారని వెంకటగిరి రాజాలకు చెందిన శ్రీ కళ్యాణరామ కంపెనీ ప్రకటించింది. ఈ మేరకు కీలక ప్రకటనను మీడియాకు విడుదల చేశారు. వెంకటగిరి కేంద్రంగా తమ మైనింగ్ కంపెనీ పనిచేస్తుందన్నారు. సైదాపురం మండలం, కలిచేడు అండ్ గోకుల బ్రిందవనం గ్రామాలలో మైకా, క్వార్జ్, ఫెల్డ్‌స్పార్ క్వారీలను కలిగి ఉన్నామన్నారు. తాము 1920/1930ల నుండి ఏపీ రాష్ట్రంలో మచ్చలేని రికార్డుతో మా మైకా, క్వార్జ్ అండ్ ఫెల్డ్‌స్పార్ క్వారీలను నిర్వహిస్తున్నామని, తమ 5వ తరం కుటుంబ సభ్యులు క్వారీయింగ్ కార్యకలాపాలలో పాల్గొంటున్నారన్నారు. దయచేసి కొందరు సొంత ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి తమను లాగవద్దన్నారు. వాస్తవాలను ప్రతి ఒక్కరు గమనించాలన్నారు.

కొందరు స్వార్థ ప్రయోజనాలు, తప్పుదారి పట్టించే ప్రాధాన్యతల కారణంగా మా క్వారీలు ప్రస్తుతం పని చేయడం లేదని, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి బలవంతం చేశారని.. కొందరు చెప్పడం అవాస్తవాలన్నారు. తమ క్వారీలకు అనుమతులకు వీపీఆర్ చేసిన సహకారాన్ని ప్రకటనలో గుర్తు చేసుకున్నారు.

# పెన్నా డెల్టాకు నీటి విడుదల

(మొదటి పేజీ తరువాయి)



నిమ్మచెట్లు నీరు లేక ఎండిపోతున్నాయని రైతుల అభ్యర్థన మేరకు జలాలను సరఫరా చేసేందు కు అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఉత్తర కాలువ సమీపానగల బొమ్మవరం పంచాయతీలో నీటి ఎద్దడి ఉందని, అందుకు సంబంధించి సమగ్ర కార్యాచరణ జరగాలన్నారు.

### ఉగ్రవాదాన్ని దేశం సమగ్రంగా ఎదుర్కొంటుంది..

పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని భారత దేశం సమగ్రంగా ఎదుర్కొంటుందని, ఇప్పటికే ఆ దిశగా చర్యలు మొదలయ్యాయన్నారు. అమాయకమై న ప్రజలపై ఉగ్రదాడి అమానుషమని, ప్రపంచ దేశాలు సైతం ఈ విషయంపై ముక్తకంఠంతో ఖండించాయన్నారు. మోడీ ప్రభుత్వం పాకిస్తాన్ ఉగ్రవాదానికి దీటుగా సమాధానం చెబుతుందన్నారు. భారతదేశ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, దేశంలో ఎటువంటి అత్యవసర పరిస్థితి ఏర్పడిన దీటుగా ఎదుర్కొనే సత్తా ఉందన్నారు. కార్యక్రమంలో సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కేశవ చౌదరి, ప్రాజెక్ట్ అధికారులు, టీడీపీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.



# ప్రతి జిల్లాలో స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, స్టేడియంలు నిర్మిస్తాం



(మొదటి పేజీ తరువాయి)

3 శాతానికి పెంచినట్టు చెప్పారు. ఇటీవల ప్రకటించిన మెగా డీఎస్సీలో 16 వేలకు పైగా పోస్టుల లో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా 421 టీచర్ పోస్టులు కేటాయించామని పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయాన్ని మంత్రి ప్రశంసించారు. సాఫ్ట్‌బాల్ ఆటకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాచుర్యం ఉందని, భారత్‌లో కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. పోటీలో పాల్గొంటున్న క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. ఈ పోటీల్లో నెల్లూరు విక్రమ సింహపురి యూనివర్శిటీ, మహారాష్ట్ర సంత్ గాడ్గే బాబా అమరావతి యూనివర్శిటీ, కేరళ యూనివర్శిటీ ఆఫ్ కాలికట్, కొల్హాపూర్ శివాజీ యూనివర్శిటీ జట్లు తుదిదశకు చేరుకున్నాయి. గురువారం జరిగే మ్యాచ్‌ల్లో ఫైనల్ ర్యాంకులు ఖరారు కానున్నాయి. అదేరోజు సాయంత్రం 4 గంటలకు ముగింపు వేడుక జరగనుంది. ఈ టోర్నమెంట్ వర్శిటీ ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత ఆధ్వర్యంలో, అధ్యాపకులు, సిబ్బంది, వివిధ యూనివర్శిటీల కోచ్‌లు, అంపైర్లు, రిఫరీల పర్యవేక్షణలో జరుగుతుంది.



# నూతన రేషన్‌కార్డుల కోసం ధరఖాస్తు చేసుకోండి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోనే శ్రామిక గిరిజన కాలనీ వాసులకి కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ గురించి బుధవారం వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ నిన్నటి రోజు రాష్ట్రంలో రేషన్ కార్డుల స్మార్ట్ కార్డు ప్రక్రియ ప్రవేశ పెట్టడంతో పాటు ఆరు అంశాలు ఈ రేషన్‌కార్డు నమోదు ప్రక్రియను వివరించారు. అందులో భాగంగా ఏదైతే అట్టడుగునున్న పేద గిరిజనులు ఇప్పటికే కూడా రేషన్ కార్డు లేక ఇబ్బంది పడుతున్నారు. వాళ్ళందరూ కూడా రేషన్ కార్డులు ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవాల్సిందిగా కోరుతూ కొత్త రేషన్ కార్డులు నమోదు అడ్రస్ మార్పు చేర్పులు కొత్త పేరు నమోదు పేరు తొలగింపు ఇవన్నీ కూడా సచివాలయంలో ఆన్‌లైన్ ద్వారా రేషన్ కార్డుని పొందవలసిందిగా కోరుచు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందడం జరుగుతుంది. కూటమి ప్రభుత్వం సర్వేపల్లి నియోజకవర్గంలోని కూటమి నాయకులందరూ కూడా తమ గ్రామ పంచాయతీ పరిధిలో ఎవరైతే అర్హత ఉండే రేషన్ కార్డులు లేక ఇబ్బంది పడుతున్నారు. అందరికీ కూడా దగ్గరుండి సచివాలయాలకు అందుబాటులో ఉండే రేషన్ కార్డులు ఇప్పించవలసిందిగా కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో ఏంసి డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, సుబ్రహ్మణ్యం మధు, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్‌ల వ్యాఖ్యలను ఖండిస్తున్నాం



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు గత 15 రోజుల నుంచి చేస్తున్న సమ్మెలో భాగంగా వారు ఎంతో సీనియర్స్ అయినటువంటి ఏఎన్‌ఎంల గురించి హెల్త్ సూపర్వైజర్ల గురించి, డాక్టర్ల గురించి చాలా అవహేళనగా అవమానకరంగా మాట్లాడుతున్నారు. అది ఎలాగంటే ఏఎన్‌ఎం టెన్త్ క్లాస్ క్వాలిఫికేషన్ ఆమెకి రూ.50వేల జీతం ఇస్తున్నారు.. సూపర్వైజర్స్‌కి రూ.70వేలు జీతం ఇస్తున్నారు.. ఇంకా పై సూపర్ రోజులకు ఏబీసీడీలు రానటువంటి సూపర్వైజర్లకు రూ.లక్ష రూపాయలు పైన జీతం ఇస్తున్నారు అని వ్యాఖ్యానిస్తున్నారు. రెండవది మేము గ్రామాలలో ఉండాలంటే డాక్టర్లు 24 గంటలు అక్కడే పని చేయాలి నర్సులు ఏఎన్‌ఎంలు సూపర్వైజర్లు అందరూ కూడాను నైట్ డ్యూటీలో ఉండాల్సిందేనని అని చెప్పడం జరిగింది. వాస్తవానికి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ అనేవారు ఒక సంవత్సరానికి బాండ్ మీద అగ్రిమెంట్ రాసి వచ్చియున్నారు. ఆ అగ్రిమెంట్ ప్రకారంగా వారు రాసిన దాని ప్రకారంగా మేము గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామని మొదటి పాయింట్ రెండవది మేము మీరిస్తున్నటువంటి శాలరీకి ఒప్పుకుంటున్నాము అని ఆ బాండ్ల పైన సంతకాలు చేసి కూర్చున్నారు. మరొకటి ఏ నెలలో ఆఫ్టాల్ ఏఎన్‌ఎంలు ఇమ్మైజేషన్ వేస్తున్నారని వ్యాఖ్యానించడం చాలా తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. ఎందుకంటే ఈ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ అనేవారు గత ఆరు సంవత్సరాల క్రితం నేషనల్ హెల్త్ మిషన్ అనే కార్యక్రమం కింద నియమించారు. వీరిని రెగ్యులర్ చేసే పరిస్థితి ప్రభుత్వానికి లేదు, వీరు చదివిన చదువు బిఎస్సి నర్సింగ్. కానీ వీళ్ళు మేము డాక్టర్లం అనే ఒక భ్రమలో బ్రతుకుతూ మిగిలిన వారందరూ పనికిరాని వాళ్ళు చదువు లేని వాళ్ళు శుద్ధ వేస్ట్ అంటూ కించపరుస్తూ చాలా చాలా మాటలు మాట్లాడుతూ ఉన్నారు. మేము ఒకటే చెబుతున్నాం. బిట్ లెవెల్ ప్రొవైడర్స్ ఎవరైతే ఉన్నారో మీరందరూ కూడాను బీఎస్సీ నర్సింగ్ అంటే స్టాఫ్ నర్స్ క్వాలిఫికేషన్ మీరు డాక్టర్స్ కాదు. చాలా దగ్గరలో మేము డాక్టర్లని డాక్టర్ల తర్వాత మేమే డాక్టర్లని అని అబద్ధాలు చెబుతూ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు. ఇది ఒకసారి గమనించండి మరొక విషయం మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ అంటే డాక్టర్ ఒక బీఎస్సీ నర్సింగ్ చేసినటువంటి స్త్రీ 100 మంది డాక్టర్లతో సమానం అని మాట్లాడుతూ డాక్టర్లను కూడా కించపరుస్తూ అవమాన పరుస్తూ మాట్లాడుతున్నారు. ఇది యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. వైద్య ఆరోగ్యశాఖలో ఈ ఎమ్మెల్యే హెచ్‌పీలు అనేవారు రాకముందు నుంచి దాదాపు 1960 నుంచి కూడాను ఏఎన్‌ఎంలు పనిచేస్తున్నారు. ఈ ఏఎన్‌ఎంలు ఇప్పుడు వచ్చినటువంటి మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్ ఎవరైతే ఉన్నారో వారి తల్లి గర్భంలో ఉన్న ప్పుడు వారి తల్లి యొక్క ఆరోగ్యాన్ని కాపాడుట కొరకు ధనుర్వాతం రాకుండా కాపాడుటకు వ్యాక్సినేషన్ చేసినవారే, ఆ గర్భవతి అయిన తల్లికి రక్తహీనత రాకుండా ఆరోగ్యంగా ఉండేందుకు ఐరన్ మాత్రలను పంపిణీ చేసి వారి చేత మింగించినది వారే ఈ ఏ, బి, సి, డి లు రావు అని ఎవరినైతే కించపరిచారో వారు గతంలో ఆ తల్లి యొక్క గర్భం నుంచి బయటకు వచ్చిన తర్వాత ఎంఎల్‌హెచ్‌ఓ అనే వారికి వ్యాధి నిరోధక టీకాలు వేసిన వారే మీరన్నట్టు ఆ ఏబిసిడి రాని ఏఎన్‌ఎంలే, సూపర్వైజర్ లే, వీరికి ఇప్పుడు రూ.50వేలు, రూ.60వేలు, రూ.70వేలు, రూ.లక్ష జీతాలు వస్తున్నాయంటే వారు ప్రారంభంలో 350 రూపాయల నుంచి 500 రూపాయలు జీతం తీసుకుంటూ ప్రజల యొక్క ఆరోగ్యాలు కాపాడుతూ ఉన్నందుకుగాను 2025 సంవత్సరాల సర్వీసు ప్రజల ఆరోగ్యం కొరకు పాటుపడినందుకుగాను ఇప్పటికి వారికి ఆ వేతనం వచ్చింది అంతేగాని మీరు ఇప్పుడు చేరినట్టు 25 వేల రూపాయలు జీతం అప్పుడు వాళ్లకు లేదు కనుక ఇలాంటి వ్యాఖ్యలు మాట్లాడకుండా ఉండడం శ్రేయస్కరం మంచిది. మరొకటి మీతో పాటు పనిచేస్తున్న ఏఎన్‌ఎంస్‌ని మీరు ఎంత హీనంగా మాట్లాడుతున్నారో ఆశాలను ఎంత దౌర్భాగ్యక మాట్లాడుతున్నారో అందరికీ తెలిసిన విషయమే మీరు స్టాఫ్ నర్స్ అయినటువంటి వారిని మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్స్‌గా ప్రభుత్వ నియమించింది. అంతేగాని మీరు ఎంబిబిఎస్ చేసి డాక్టర్లు అయితే కాదు వారికి సమానం కూడా కాదు ఆలోచించండి నీ మనస్సాక్షిని అడగండి, ఇలాంటి అవివేకమైన అనాలోచిత మాటలు మాట్లాడితే రాబోవు కాలంలో పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని యునైటెడ్ మెడికల్ హెల్త్ యూనియన్ తరఫున మీకు తెలియజేస్తున్నాను. ఈ నిరసన కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు ఏ.మస్తాన్ బి, ఆరోగ్య సహాయకులు కామాక్షమ్మ, రాధా, కుమారి, వెంకటేశ్వర్లు, సాని శివప్రసాద్, హైమావతి, అరుణ, వైద్య ఆరోగ్యశాఖ ఫీల్డ్ స్టాఫ్ అందరు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజు ఆశయాలను కొనసాగించాలి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు త్యాగ నిరతిని అందరూ గుర్తెరిగి వారి భాధ్యతల పట్ల మరింత కార్యోన్ముఖులు కావాల్సిన అవసరం ఉందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో అమరవీరుడు, స్వాతంత్ర సమరయోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతిని జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జేసీ కార్తీక్, డిఆర్ఓ ఉదయభాస్కర్, సెట్నెల్ సీఈఓ నాగేశ్వర రావు పూలమాలలతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు లాంటి త్యాగధనుల ఫలితంగా వచ్చిన స్వాతంత్రాన్ని కాపాడుకునే దిశగా ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్లోని వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## విప్లవ యోధుడు అల్లూరి వర్ధంతి వేడుకలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అగ్గి పిడుగు విప్లవ యోధుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు డిఆర్‌డిఎ వెలుగు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శ్రీనివాసరెడ్డి సిబ్బందితో కలిసి అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలుగు ఏపిఎం కృష్ణారావు ఎంపీడీవో కే.శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు మహాశక్తిగా మన్యం వీరునిగా దేశ స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడన్నారు. మన్యం ప్రాంతంలో ఉన్న వీరులను ఒక్కొక్కరిని ఒక్క సైనికునిగా తయారుచేసి స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వారిని ఎదిరించారన్నారు. దేశం కోసం తన ప్రాణాన్ని తృణప్రాయంగా వదిలారన్నారు. అల్లూరి సీతారామరాజు బ్రిటిష్ వారిని ఎదిరించి వారి తుపాకులకు బలై పోయిన విప్లవ వీరునిగా భరతమాత ముద్దుబిడ్డగా పేరు తెచ్చుకున్నారన్నారు. అలాంటి వీరుని వర్ధంతి జరుపుకోవడం మన అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది స్వయం సహాయక సంఘ సభ్యులు మండల పరిషత్ సిబ్బంది నాయకులు వనిపెంట వెంకటసుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన కేతంరెడ్డి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నగరంలోని సిరి మల్టీప్లెక్స్ థియేటర్ సమీపంలో మల్లేపల్లి వినయ్ కుమార్ ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను నెల్లూరు టీడీపీ నాయకులు కేతంరెడ్డి వినోద్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు. బుధవారం ఉదయం వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన వినోద్‌రెడ్డి సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు శుద్ధిజల అందించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్‌ను అభినందించారు. ప్రజలు శుద్ధి జల కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## ధనుంజయ నాయుడికి మాతృవియోగం



**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండలం కనుపూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు ఉప్పలపాటి ధనుంజయ నాయుడి తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ వార్త తెలుసుకున్న సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మంగళవారం కనుపూరు గ్రామానికి చేరుకున్నారు. ధనుంజయ నాయుడిని వ్యక్తిగతంగా పరామర్శించిన సోమిరెడ్డి, ఆయన తల్లి భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# డ్రైను కాలువలను ఆక్రమిస్తూ శాశ్వత నిర్మాణాలు చేపట్ట వద్దు

## కమిషనర్ వైఓ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలో డ్రైను కాలువలను ఆక్రమిస్తూ సమీప గృహాల వారు ఏలాంటి శాశ్వత నిర్మాణాలను చేపట్టరాదని, డ్రైను కాలువల పూడికతీత పనులకు అడ్డంకిగా ఉంటే ఇంటికి సంబంధించిన మెట్లు, ర్యాంపులు, తదితర నిర్మాణాలను తప్పనిసరిగా తొలగించి వేస్తామని కమిషనర్ వైఓ నందన్ తెలియజేశారు. పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 7వ డివిజన్ నవాబుపేట, చాకలి వీధి, శెట్టిగుంట రోడ్డు, లక్ష్మీపురం, గమళ్ల వీధి తదితర ప్రాంతాలలో ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ కార్యదర్శులతో కలిసి కమిషనర్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిల సూచనల మేరకు సుమారుగా ఒకటిన్నర కోటి రూపాయలతో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా డ్రైను కాలువల పూడికతీత పనులతో పాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న, పెద్ద కాలువల్లో మొత్తం డీసిల్టేషన్ పని మొదలుపెట్టామని తెలిపారు. అన్ని డివిజన్లలో గ్యాంగ్ వర్క్ చేపట్టి డ్రైను కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్ల నుంచి పేరుకుపోయిన సిల్ట్‌ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోయిందని, దోమల పూర్తి నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా చెత్త సేకరణ వాహనాలకు మాత్రమే గృహ వ్యర్థాలను అందించాలని, బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను వేస్తే జరిమానాలతోపాటు అవసరమైతే క్రిమినల్ చర్యలు కూడా తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. నూతన భవనాలకు సంబంధించిన అసెస్మెంట్ ను పరిశీలించి, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది ద్వారా కొలతలు వేయించి పన్ను డిమాండ్ నోటీసులను తనిఖీ చేశారు. నూతన భవన నిర్మాణాల వద్ద బిల్డింగ్ ప్లాన్, అనుమతులను తప్పనిసరిగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. నవాబుపేటలోని పట్టణ ఆరోగ్య కేంద్రం, రైతు బజార్ లను కమిషనర్ సందర్శించారు. రైతు బజార్ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ పనులను కమిషనర్ పరిశీలించి సిబ్బందికి వివిధ సూచనలను జారీ చేశారు.అనంతరం స్థానిక ఆత్మకూరు బస్టాండు కూడలి నుంచి స్టోన్ హౌస్ పేటకు వెళ్లే ప్రధాన మూడు మార్గాలను బ్లాక్ చేస్తూ ఆక్రమించిన వీధి వ్యాపారాల దుకాణాలను, తోపుడుబండ్లను కమిషనర్ తొలగించారు. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ వారిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం డీఈ రఘురామ్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు పట్టణంలోని విరాట్ నగర్‌లో వేంచేసి యున్న శ్రీ మద్వి విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సేవలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకొని బ్రహ్మంగారి ఆలయంలో బుధవారం ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొని తరించారు. స్వామి వారి ఆశీస్సులు ఎమ్మెల్యేకి పురోహితులు అందించారు. ముందుగా ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ఘన స్వాగతం పలికారు. శాలువా పూలమాల ధరింపజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఉభయకర్తలు కోడూరు పోలిరెడ్డి కుటుంబ సభ్యులు స్థానిక నాయకులు పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి జూపల్లి రాజారావు తిరుపతి ఆచారి గంగ పట్ల హజరత్ వెంగయ్య పవన్ ప్రసాద్ భక్తులు తదితరులు ఉన్నారు.

# రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి, అల్లూరి సీతారామరాజు వర్ధంతి



**ఇందుకూరుపేట, మేజర్‌న్యూస్ :** ఇందుకూరు పేట మండలం పల్లిపాడు గ్రామంలో ఉన్న పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో భారతదేశ జాతీయ గీత రచయిత రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి, అదే విధంగా మన్యం వీరుడు స్వతంత్ర సమరయోధులు అల్లూరి సీతారామ రాజు వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. తొలుత కమిటీ సభ్యులు గంపల మంజుల, గంటా విజయశ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్రపటానికి, అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర సంగ్రామంలో ఒక్కొక్కరు ఒక్కో విధంగా పోరాటం చేశారు. కొందరు బ్రిటిషర్లపై తిరగబడి పోరాటం చేస్తే, మాతృభూమికి దాస్యవిముక్తి కలిగించటానికి మరికొందరు తమ రచనలు, కవితలు ద్వారా ప్రజల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించారని అన్నారు. అటువంటి కోవకు చెందిన వ్యక్తుల్లోఒకరు విశ్వకవి, జాతీయ గీత సృష్టికర్త, నోబెల్ అవార్డు గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ అని తెలియజేశారు. అనంతరం కమిటీ సభ్యులు కందికట్టు రాజేశ్వరి మాట్లాడుతూ.. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు అని తెలిపారు. మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి అని అన్నారు. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు, తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారు అని పేర్కొన్నారు. 1924 మే 7న శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారని, నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆ మహా వీరుడిని ఒకసారి స్వతంత్ర పోరాట కేంద్రమైన మనపినాకిని సత్యాగ్రహ గాంధీఆశ్రమంతరపున ఆయన ఒక్కసారి, ప్రజలందరూ స్మరించుకుందాం అని తెలియజేశారు. కమిటీ సభ్యులు షేక్.అల్లా బక్షు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ స్థాపించి స్వతంత్ర పోరాట కేంద్రం అయినటువంటి పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమం ద్వారా నేటితరం యువతలో దేశభక్తిని పెంపొందించే విధంగా భారత దేశం స్వతంత్రం కోసం ప్రాణాలర్పించి నటువంటి ఎందరోనాయకుల కార్యక్రమాలను ఇక్కడ జరపడం, వారు చేసినటువంటి త్యాగాలను గుర్తు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్థాన్‌కి బుద్ధి చెప్పిన ఆపరేషన్ సింధూర్

## బీజేపీ జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ కుమార్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** భారతదేశానికి విరోధంగా కుట్రలు పన్నుతూ ఉగ్రవాదులకు ఆశ్రయం ఇచ్చే పాకిస్తాన్‌కి ఈ దాడి గట్టి హెచ్చరిక అని బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్ అన్నారు. పహల్గామ్ దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతి భార్య నుదిటి సింధూరాన్ని చెరిపివేసిన ఉగ్రవాదుల తీరుకు భారత సైన్యం ఘాటైన ప్రతీకారం తీర్చిందనీ, ఇది 'నయా భారత్'. కళ్ల ముందే కలల్ని ధ్వంసం చేసిన వారికి ఇదే సమాధానం. ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన భారత భద్రతా దళాలకు నా హృదయపూర్వక అభినందనలు. తెలియజేశారు. వీర జవాన్ల ధైర్యానికి, సమర్థతకు జోహార్లు!"ఉగ్రవాదుల కవ్వింపు చర్యలకు మౌనంగా ఉండే రోజులు పోయాయినీ భారత్ కన్నెర్ర చేస్తే పాకిస్తాన్ నేలమట్టమవుతుంది అనే విషయాన్ని భారత సైన్యం మరోసారి నిరూపించిందనీ,.ఈ విజయం దేశ ప్రజలందరికీ గర్వకారణం." అని అన్నారు.

# విధులను నిబద్ధతతో నిర్వహించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగర పాలక సంస్థలో వివిధ విభాగాలలో విధులను నిర్వహిస్తున్న సిబ్బంది నిబద్ధతతో తమ బాధ్యతలను నిర్వహించాలని కమిషనర్ వైఓ నందన్ ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని వివిధ విభాగాలను కమిషనర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పెన్షన్ విభాగాన్ని సందర్శించిన కమిషనర్ విభాగం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వివిధ కేటగిరీలో పెన్షన్ లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. హౌసింగ్ విభాగంలో సిబ్బంది దైనందిన విధుల నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. టిడ్కో లబ్ధిదారులకు హౌసింగ్ విభాగం సిబ్బంది అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం వార్డు సచివాలయాలకు సంబంధించిన హెచ్ సెక్షన్ ను తనిఖీ చేశారు. సచివాలయాల కార్యదర్శుల ప్రతిరోజూ అటెండెన్స్, మంజూరు చేసిఉన్న సెలవులు తదితర వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ సెక్రటరీ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

# 4, 17వ వార్డుల పారిశుద్ధ్య పనులను పరిశీలన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 4, 17వ వార్డు నందు పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ చేయడం జరిగింది. 17వ వార్డు ఆకుతోట సచివాలయంలో ఆలస్యంగా మస్టర్‌కి హాజరైన సెక్రెటరీనీ మందలించారు. 4వ వార్డ్ జాకీర్ హుస్సేన్ నగర్, మారుతీ నగర్‌లలో పర్యటించారు, అక్కడ పని చేస్తున్న సిబ్బంది అందరూ ఫీల్డ్‌లో ఉన్నారా అని చెక్ చేశారు. అక్కడ జరుగుతున్న ఫాగింగ్ ప్రక్రియను, టిఎంఎక్స్‌తో 20 చేస్తున్న పూడికతీత పనులను పరిశీలించారు. 4వ వార్డ్ సెక్రటరీ మస్టర్‌కి హాజరు కాకుండా, అటెండెన్స్ రిజిస్టర్‌లో హాజరు వేయకుండా ఉండడంతో మెమో జారీ చేశారు. ప్రతి ఒక్క సెక్రటరీ మాస్టర్‌కు తగు సమయంలో హాజరై అటెం డెన్స్ రిజిస్టర్‌లో హాజరు ప్రతిరోజు వెయ్యాలని సూచించారు. అలా చేయని వారిపై తగుచర్యలు తీసుకుంటామని ఆరోగ్య అధికారి హెచ్చరించారు.

# రైల్వే స్టేషన్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు



**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** అసంఘటిత రంగ కార్మికులు ఈ శ్రమ్ పథకంలో చేరితే అనేక గొప్ప ప్రయోజనాలు చేకూరుతాయని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కె.వాణి పేర్కొన్నారు. ఈ పథకంలో ఉచితంగా ప్రతి కార్మికుడు చేరవచ్చని న్యాయమూర్తి సూచించారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ సూచనలతో మేడే వారోత్సవాల సందర్భంగా నెల్లూరు రైల్వే స్టేషన్ దగ్గర కార్మికులకు బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ.. ఈ శ్రమ్‌లో చేరిన ప్రతి అసంఘటిత రంగ కార్మికుడికి 12 అంకెలు గల ప్రత్యేక గుర్తింపు కార్డును ఇస్తారని ఈ కార్డు ఉంటేనే ప్రభుత్వం అందించే అన్ని రకాల సామాజిక భద్రత వివిధ సంక్షేమ పథకాలకు కార్మికులను గుర్తింప చేయడం జరుగుతుందని ఇందులో నమోదు చేసుకున్న ప్రతి కార్మికుడికి ఒక సంవత్సరం పాటు ప్రధాన సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల రూపాయలు ప్రమాద మరణ కార్మికుల కుటుంబ సభ్యులకు అంగవైకల్య కార్మికులకు ఉచితంగా కల్పించడం జరుగుతుందని ప్రభుత్వం అసంఘటితరంగ కార్మికులను ఉద్దేశించి చేసే పథకాలు విధానాలను ఈ డేటా బేస్‌ని ప్రామాణికంగా తీసుకుంటున్నారని న్యాయమూర్తి పేర్కొన్నారు. వలస కార్మికులు ఎక్కడ ఉన్నా వారిని గుర్తించి వారికి ఉపాధి కల్పించటం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని న్యాయమూర్తి పేర్కొన్నారు. 16 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు లోపు వారు ఆదాయపన్ను ఇన్‌కమ్ టాక్స్ పరిధిలోనికి రానివారు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్, ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ సదుపాయం లేనివారు అసంఘటిత రంగ కార్మిక కేటగిరీలలో తప్పనిసరిగా పనిచేస్తూ ఉండే వారు ఈ పథకంలో చేరడానికి అర్హులని న్యాయమూర్తి పేర్కొన్నారు. అసంఘటిత కార్మికులు ఎవరంటే వ్యవసాయ, అనుబంధ పనివారు చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ కూలీలు ఉద్యానవనాల పనివారు నర్సరీలు పాడి పరిశ్రమ ఉమ్మడి వ్యవసాయదారులు మత్స్యకారులు భవన, దాని అనుబంధ రంగాలలో పనిచేసే వారు తాపీ తవ్వకం రాళ్లు కొట్టే పని సెంట్రింగ్ ప్లంబింగ్ పెయింటర్ ఎలక్ట్రీషియన్ వెల్డింగ్ ఇటుక సున్నం బట్టీలు కాంక్రీట్ మిక్సర్లు బావులతో కూడిక తదితరులని న్యాయమూర్తి వాణి పేర్కొన్నారు. అక్కడి కార్మికులకు న్యాయమూర్తి సూచనలతో లేబర్ ఆఫీసర్స్ ఏ అనిల్ కుమార్ ఐ.వెంకటేశ్వర రావుతో అక్కడికక్కడే ఈ శ్రమ్ కార్డులు ఇచ్చారు. న్యాయ మూర్తి స్వయంగా ఈ శ్రమ్‌లో చేర్పించినందుకు కార్మికులు న్యాయమూర్తి వాణికి కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ బాలాలయ మహా సంప్రోక్షణ



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మూలాపేటలోని శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానం పునః నిర్మాణం చేయు సందర్భంగా మే 4వ తేదీ నుండి మే 7వ తేదీ బుధవారం వరకు శ్రీ స్వామి వారి నూతన బాలాలయ మహా సంప్రోక్షణ దేవస్థానంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం విద్వాన్ ఎన్.నరసరాజ భట్టార్, ప్రధాన అర్చకులు, శ్రీ నారాయణ స్వామి దేవస్థానం మేల్కోటి వారి ఆధ్వర్యంలో ద్వారార్చన, చతుస్థానార్చన, నిత్య హెూమాలు, శాంతి హెూమాలు, ప్రాయశ్చిత్త హెూమాలు, మహా పూర్ణాహుతి, గ్రహ ప్రీతి, యాత్రాదానం, కుంభోత్తాపనం, ఉదయం 9 గంటల నుండి 10.30 గంటల వరకు పుబ్బ నక్షత్రయుక్త మిధునలగ్న పుష్కరాంశమందు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి బాలాలయ మహాసంప్రోక్షణ, మహా నివేదనం, కర్పూర హారతి, శాత్తుమొరాయ్, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చక స్వాములు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు అన్ని దేవస్థాన చైర్మన్ మజ్జిగ చంద్రమౌళిరెడ్డి, దేవస్థాన సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి జె.శ్రీనివాసరావు, దేవస్థాన వ్యవస్థాపక సభ్యులు ఆనం చంద్రశేఖర్ రెడ్డి, మన్నెం లక్ష్మీనాథ్‌రెడ్డి, తుమ్మల సుమన్ తేజరెడ్డి పర్యవేక్షణలో జరిగాయి. ఈ కార్యక్రమంలో సిబ్బంది, భక్తులు విశేషంగా పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.


# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య

**కావలి, మేజర్‌న్యూస్ :** ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి బుధవారం పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. కావలి పట్టణం వైకుంఠ పురంకు చెందిన అన్నం సిద్దయ్య, వరలక్ష్మి దంపతుల కుమార్తె ప్రియాంక నలుగు కార్యక్రమం కావలి పట్టణంలోని ఏఎన్ఆర్ కల్యాణ మండపంలో జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. కావలి పట్టణం ముసునూరుకు చెందిన బేతి రెడ్డి వెంకట్రావు- లక్ష్మీ దంపతుల కుమార్తె సిరి నలుగు కార్యక్రమం ముసునూరులో జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. కావలి పట్టణం వెంగలరావు నగర్‌కు చెందిన ఇరువూరి పిచ్చయ్య నాయుడు - రామ తులసి దంపతుల కుమారుడు సందీప్ నలుగు కార్యక్రమం వెంగల రావు నగర్ లోని వారి నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి పట్టణం ముసునూరుకు చెందిన బేతిరెడ్డి వెంకట్రావు- లక్ష్మీ దంపతుల కుమార్తె సిరి నలుగు కార్యక్రమం ముసునూరులో జరిగింది. ఈ కార్యక్ర మంలో ఎమ్మెల్యే పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించారు. అనంతరం



కావలి పట్టణం 29వ వార్డు నార్త్ జనతాపేటకు చెందిన కన్నం సుబ్బమ్మ ఉత్తర క్రియలలో ఎమ్మెల్యే పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించా రు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, పోట్లూరి శ్రీనివాసులు, తిరివీధి ప్రసాద్, నాయుడు రాంప్రసాద్‌లు పాల్గొన్నారు.

# రేషన్ కార్డుల ఆన్ లైన్ సేవలు ఉపయోగించుకోండి : తహసిల్దార్ స్వప్న



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రేషన్ కార్డుల ఆన్‌లైన్ సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని తహసిల్దార్ స్వప్న తెలియజేశారు. బుధవారం ఆమె ఈ విషయంపై మాట్లాడారు. గ్రామ సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని తహసిల్దారు తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యులను నమోదు చేయడం, రేషన్ కార్డు నుండి తొలగించే ప్రక్రియ, రేషన్ కార్డు నుండి విభజన చేయడం, కార్డును అధికారులకు అప్పగించడం, చిరునామాలు మార్పులు చేసుకోవడం, ఆధార్ నెంబరు సరి చేసుకునేందుకు తగిన సేవలు పొందే అవకాశం ఉందని తహసిల్దారు ప్రజలకు వివరించారు. ప్రజా ప్రతినిధులు కూడా ఈ విషయంపై అవగాహన కల్పించాలని తహసిల్దార్ తెలియజేశారు.

## అల్లూరి సీతారామరాజుకు నివాళి : జడ్పీ చైర్ పర్సన్



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు బుధవారం డిప్యూటీ సీఈఓ మోహన్ రావు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దొంతాలి గ్రామ రహదారికి మోక్షం

- **శరవేగంగా జరుగుతున్న ప్రధాన రహదారి పనులు**
- **నిర్మాణ పనులను పరిశీలించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దొంతాలి గ్రామంలో జరుగుతున్న గ్రామ ప్రధాన రహదారి రోడ్ పనులను టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాలు కనుగుణంగా నిర్మాణా పనులను పూర్తి చేయాలన్నారు. దొంతాలి ప్రజలు కోరిక మేరకు ప్రధాన రహదారి పనులను పూర్తి చేస్తున్నామన్నారు. అనంతరం దొంతాలి ప్రజల నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మలినేని వెంకయ్య నాయుడు, చండి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం ఒక వ్యూహాత్మక బోర్డు ఆట



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** చదరంగం అనేది ఒక వ్యూహాత్మక బోర్డు ఆటని ఉపాధ్యాయుడు శ్రీనివాసులుతెలిపారు గ్రంథాలయాధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరా కార్యక్రమంలో భాగంగా9వ రోజు చదరంగం పై శిక్షణ నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులు ఇద్దరు ఒక జట్టుగా ఏర్పడి ఈ చదరంగాన్ని ఆడారు. చదరంగం అనేది ఒక క్రీడా శాస్త్రీయ ఆలోచన, కళల యొక్క అంశాల కలయికతో కూడిన అత్యంత పురాతనమైన మేధోపరమైన, సాంస్కృతిక ఆటలలో ఒకటి అని తెలిపారు. చదరంగం అనేది ప్రపంచవ్యాప్తమైన ఆట ఇది న్యాయంగా సమ్మిళితంగా, పరస్పర గౌరవాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. చదరంగం అనేది ఇద్దరు ఆటగాళ్లు వ్యూహాత్మకంగా ఆడే ఆట అని దీనిలో లక్ష్యం వివిధ రకాల ఆడే పావులను ప్రతి ఒక్కటి నిర్దేశించిన సాధ్యమైనా కదలికలతో ప్రత్యర్థి కింగ్ పావును పట్టుకునేందుకు ప్రయత్నిస్తున్న స్క్వేర్ బోర్డు చుట్టూ తరలించడం నేడు ఆట యొక్క సుమారు రెండు వేల కంటే ఎక్కువ గుర్తించదగిన వైవిధ్యాలు ఉన్నాయన్నారు. చెస్సు సంభాషణ సంఘీభావం, శాంతి సంస్కృతిని పెంపొందించడానికి ఒక ముఖ్యమైన వేదికను అందిస్తుందని తెలిపారు కావున చదరంగం విద్యార్థుల యొక్క ఆలోచన శక్తిని మేధా సంపత్తిని సమకూరుస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉన్నారు.

# చారిత్ర్యాత్మకప్రాధాన్యత కలిగిన శ్రీ అలఘునాధస్వామి ఆలయం

**● భక్తుల విశేషాదరణ ● నేడే కళ్యాణోత్సవం**

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు పట్టణంలోని తూర్పువీధి ప్రాంతంలో ఉన్న శ్రీదేవి,భూదేవిసమేత శ్రీశ్రీశ్రీ అలఘునాధస్వామి ఆలయం అత్యంత ప్రాచీనచరిత్ర, స్థల మహత్మ్యం కలిగినదికాగా నిత్యధూపధీపనైవేద్యాలతో, భక్తుల విశేషాదరణతో దినదినప్రవర్ధమానంగా విరాజిల్లుతోంది. ఈ ఆలయానికి దాదాపు 778 సంవత్సరాల చరిత్ర కలిగి ఉండగా అత్యంత స్థలమహత్మ్య ఉందని భక్తుల అపారవిశ్వాసం. తెలుగుచోళరాజులచే నిర్మితమైన ఈ ఆలయంలో శ్రీదేవి, భూదేవి అమ్మవార్లు, శ్రీ అలఘునాధ స్వామిలు శ్రీకృష్ణదేవరాయలచేత పూజలందుకున్నారని చరిత్ర ఆధారాలు న్నాయి. ఈ ఆలయం క్రమీణా జీర్ణావస్థకు చేరుకోగా దశాబ్దం క్రితం భక్తులు ఒక కమిటీగా ఏర్పడి ఆలయ ఈజర్ణోద్ధరణకు పూనుకున్నారు. 2013లో ప్రభుత్వ సాయం, దాతల విరాళాలు సేకరించి ఆలయాన్ని సర్వాంగసుందరంగా నిర్మించి విగ్రహప్రతిష్ట మహెూత్సవాలు నిర్వహిం చారు. అప్పటినుండి ఆలయంలో నిత్యధూపధీ పనైవేద్యాలతో కొనసాగు తుండగా కళ్యాణోత్సవాలు, ప్రత్యేకపండుగల కార్యక్రమాలు, ప్రతిఏటా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తుండగా భక్తుల ఆదరణ విశేషంగా పెరిగింది. నిత్యపూజలు, హనుమాన్‌చాలీసా, విష్ణుసహస్రనామ పారాయణం, శ్రవణానక్షత్రం సందర్భంగా స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవాలు, ముక్కోటి ఏకాదశినాడు ప్రత్యేకపూజలు, తదితరాలతో భక్తుల కొంగుబంగారంగా విలసిల్లుతోంది. ఆలయకమిటీ ప్రతినిధులు, అర్చకులు విశ్వనాధం శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో నిరాటంకంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అలఘునాధుని ఆలయం దినదినప్రవర్ధమానంగా వెలుతొందుతోంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమల అర్చకులచే కళ్యాణోత్సవం నిర్వహిస్తుంటారు. అన్నప్రసాదవితరణ కార్యక్రమం, అన్నమాచార్యసంకీర్తన కార్యక్రమాలు, కోలాటాలు, గ్రామోత్సవం తదితరాలను అత్యంత వైభవోపేతంగా, కోలాహలంగా నిర్వహిస్తుంటారు. ఆలయ పున:నిర్మాణాని కి, బ్రహ్మోత్సవాలకు నేటి రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామ నారాయణరెడ్డి, డిసిసిబ్యాంక్ చైర్మెన్ మెటుకూరు ధనుంజయరెడ్డిలు కూడా



అప్పట్లో తమవంతుగా సహకారమందించారు. ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, రిటైర్డ్ గెజిటెడ్ హెడ్మాస్టర్ కె.వి.శేషారెడ్డిలు కీలకంగా వ్యవహరించారు. కమిటీ ప్రతినిధులంతా కంకణదారులై ఆలయాన్ని అత్యంత సుందరంగా పునర్నిర్మించారు. ఆలయంలో అత్యంత ఆకర్షణీయంగా ధ్వజస్థంభాన్ని ఏర్పాటు చేశారు. ఇటీవల అత్యాధునికంగా కళ్యాణమండపాన్ని కూడా ఆలయ ప్రాంగణంలో నిర్మించారు.

**నేడే కళ్యాణోత్సవం :** శ్రీ శ్రీదేవి, శ్రీభూదేవి సమేత అలఘునాధస్వామి ఆలయంలో గురువారం స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం నిర్వమించేలా నిర్ణయించారు. కమిటీ సభ్యులంతా సమావేశమై ఈమేరకు నిర్ణయించారు. వైశాఖశుద్ధ ఏకాదశి సందర్భంగా ఆ కల్యాణోత్సవం నిర్వమించాలని నిర్ణయించారు. ఆలయజీర్ణోద్ధరణ జరిగి 12సంవత్సరాలు పూర్తిఅవుతున్న సందర్భంగా ఆగస్టులో మహాకుంభాభిషేకం, కళ్యాణోత్సవం, అన్నప్రసాద వితరణం తదితర కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించేలా తీర్మానించారు. గురువారం (ఈనెల8వతేదీ) ఉదయం8గంటలకు ఉత్సవవిగ్రహాలకు అభిషేకాలు, స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు జరుగుతాయని, సాయంత్రం 7గంటలకు స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం వీనులవిందుగా జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని కళ్యాణాన్ని తిలకించి స్వామి, అమ్మవార్లను సందర్శించుకోవాలని, తీర్థప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## మేడే వారోత్సవాలు నిర్వహించిన న్యాయ సేవాధికార సంస్థ



**కావలి, మేజర్‌న్యూస్ :** న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు హైకోర్టు వారి ఆదేశాల మేరకు కావలి సీనియర్ సివిల్ జడ్జి ఏ.గీత వాణి సూచనల మేరకు మేడే వారోత్సవాలు భాగంగా బుధవారం వెంగల్ రావు నగర్ వంటేరు వరదారెడ్డి పార్క్ దగ్గర మేడే వారోత్సవాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లీగల్ ఎయిడ్ మెంబెర్, న్యాయవాది ఇసకల సాయిప్రసాద్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు ఫైనాన్స్ సంస్థల దగ్గర డబ్బులు తీసుకునేటప్పుడు ఖాళీ ప్రాంసరీ నోటు, ఖాళీ చెక్కులు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే చెడు వ్యసనాలకు, దురఅలవాట్లకు దూరంగా ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లోకదాలత్ మెంబర్ మాలకొండ రెడ్డి మాట్లాడుతూ.. పేదలకు ఉచితంగా న్యాయ సహాయం లోకదాల ద్వారా పొందవచ్చునని తమ పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమం పారిశుద్ధ కార్మికులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి నేత ఉత్తరక్రియల్లో డాక్టర్ చిల్లూరు




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరు మండలం నువ్వురుపాడు మజరా పాతజంగాలపల్లిలో వైసిపి గ్రామ ఇన్‌చార్జ్ గడ్డం శ్రీనివాసులురెడ్డి సోద రుడు, వైసిపి నాయకుడు గడ్డం విజయభాస్కరరెడ్డి ఉత్తరక్రియలు బుధవారం జరుగగా జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆది శేషయ్య హాజరయ్యారు. వజయభాస్కరరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెల్సిందే. విజయభాస్కరరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసిన డాక్టర్ ఆదిశేషయ్య నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకుడు చిల్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భవన పున నిర్మాణానికి కొలతల సేకరణ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయ భవనం పున నిర్మాణానికి బుధవారం పంచాయతీరాజ్ డీఈ సిహెచ్ మణికుమార్, ఏఈ శ్రీనివాసరాజులు కొలతలు కేటాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల పరిషత్ నిధులు 27 లక్షలతో శిధిలావస్థకు చేరిన భవనంపై స్లాబ్ తొలగించి నూతనంగా పిల్లర్లను ఏర్పాటు చేసి స్లాబ్ వేనున్నట్లు వారు తెలిపారు. త్వరలో పనులు ప్రారంభించి వీలైనంత త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేస్తామన్నారు కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు మూలే వినయ్ రెడ్డి ఎంపీటీసీ గొల్లపల్లి తిరుపతి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గండిపాలెం జలాశ సమీపంలో నూతనంగా నిర్మితమై ఉన్న గంగమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఎంపీపీ నిధులు ఐదు లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ పనులను ఆలయ కమిటీ సభ్యులు ఇంజనీరింగ్ అధికారులు ప్రారంభించారు. ఎంపీపీ మూలే పద్మజా వినయ్ రెడ్డి మండల పరిషత్ నిధులు గంగమ్మ ఆలయ రోడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు, బీసీ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణానికి రూ.5లక్షలవంతున కేటాయించారు. ముందుగా ఆలయానికి వెళ్లేందుకు అవసరమైన సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. అలాగే నిర్మాణ పనులను పిఆర్డిఈ మణికుమార్ ఏఈ శ్రీనివాసరాజు పరిశీలించి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ సహాయకులు రవికుమార్ ఆలయ కమిటీ సభ్యులు పి రాజా గోపి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటినుండి శ్రీ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవం వేడుకలు

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు శుక్రవారం 9వ తేదీ నుండి ప్రారంభమై 17వ తేదీ వరకు నిర్వహింపబడతాయని ఆలయ ధర్మకర్త అన్నపురెడ్డి మోహన్ రెడ్డి తెలిపారు.



**ఆలయ చరిత్ర :** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు హిరణ్యకశిపుని సంహరించిన అనంతరం సంతోషించి లక్ష్మీదేవిని తన అంకపీఠంపై కూర్చుండ పెట్టుకుని భక్తకోటిని అనుగ్రహించుట కొరకు అర్చ బింబరూపమున ఈ నీలగిరి పర్వతంపై వెలసి ఉన్నారని మునుల వాక్యం ఆ నీలగిరి నేటి నల్లగొండగా మారిందని పెద్దలు చెబుతారు. సుమారు 1000 సంవత్సరాలకు పూర్వం ఈ ప్రాంత పరిపాలికులైన జనమేజయుని పాలనలో ప్రధానత్వం పొందిన యజు శాఖాధ్యాయి కౌశిక గోత్రోద్భవులు అయిన అబ్బా పండితుల వారు స్వామివారికి సర్వాంగ సుందరమైన కోవెల నిర్మించినారని ఆలయములోనే శాసనముల ద్వారా తెలియచున్నది నాటి నుండి శ్రీవారికి పల్లవులు చోళులు గజబతులు, విజయనగర రాజులు ఉదయగిరి నెల్లూరు నవాబులు జూపల్లి పెద లక్ష్మరాయుడు గురజాల రామన్న పంతులు ఈస్టిండియా కంపెనీ వారి పాలనలో కూడా స్వామివారికి నిత్య దూప దీప నైవేద్య కైకర్యాలతో బ్రహ్మోత్సవాలు జరుగుచున్నవి విజయనగర చక్రవర్తి అయిన శ్రీకృష్ణదేవరాయలు విజయనగర దుర్గాన్ని జయించినప్పుడు ఈ క్షేత్రంను దర్శించి ఏడు అంతస్తుల గాలిగోపుర ప్రభను నిర్మించి బంగారు గరుడసేవను జరిపించారని శాసనముల ద్వారా తెలుస్తున్నది. ఈ ఆలయమునకు ఈశాన్య దశయందు గుహలోపల శ్రీ త్రయంబిక సమేత శ్రీ గుహ మల్లేశ్వర స్వామి వారు స్వయంభుగా వెలసి భక్తులను అనుగ్రహించుచున్నారు. ఒకే పర్వతంపై శివకేశవులు వెలసి పూజలు అందుకుంటూ భక్తులను అనుగ్రహిస్తూ ఇది హరిహర క్షేత్రంగా విరాజిల్లుతుంది. ఈ క్షేత్రం నందు వెలసిన శివకేశవులను దర్శించుకున్న వారికి కాశీలో విశ్వేశ్వరుడు తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించిన పుణ్యము లభించునని పండితులు చెబుతారు. స్వామివారి బ్రహ్మోత్సవాలలో జరిగే ధ్వజారోహణం వసంతోత్సవం రోజుల్లో సంతానం కోసం గరుడ ముద్దులు పట్టుట ఈ క్షేత్ర ప్రాధాన్యము స్వామి వారి కళ్యాణం చేయించిన వారికి అష్టైశ్వర్య ప్రాప్తి కలుగుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసము మన దేశంలోనే కనివిని ఎరుగని రీతిలో ఈ క్షేత్రంలో మాత్రమే జరుగు అలకలతోపు ఉత్సవములు దర్శించి తరించవలసినదే ఈ క్షేత్ర పాలకొడుగా శ్రీ ఆంజనేయస్వామి కొలువై ఉన్నారు స్వామివారికి ఆకుపూజ చేయించినట్లయితే సకల అరిష్టములు దోషములు తొలగిపోతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.

**కార్యక్రమ వివరాలు :** 9వ తేదీ శుక్రవారం అంకురార్పణ అంకినపల్లె శివ శంకర్ రెడ్డి నేలవేణి దంపతులు ఉభయకర్తలు 10వ తేదీ ధ్వజారోహణం చేజర్ల చలమారెడ్డి మాధవి దంపతులు ఉభయకర్తలు శేష వాహనోత్సవానికి అంకనపల్లి ఓబుల్‌రెడ్డి దంపతులు ఉభయకర్తలు 11వ తేదీ హనుమంత సేవ పడమట వీధి వారు ఉభయకర్తలు 12వ తేదీ దక్షిణపు వీధి వారు ఉభయకర్తలుగా బంగారు గరుడసేవ 13వ తేదీ నంబూరి మనోజ్ లతా దంపతులు ఉభయకర్తలుగా గజోత్సవం 14వ తేదీ శ్రీవారి కల్యాణోత్స మహెూత్సవాలు హయాగజా మహెూత్సవాలు జరుగుతాయి. అలాగే 15వ తేదీ శ్రీ మారుతి అన్నదాన సమాజం నల్లగొండ తూర్పు వీధి వారు ఉభయకర్తలుగా అలకల తోపు చోర సంవాదం లక్ష్మీ సంవాదం కార్యక్రమాలు 16వ తేదీఆకిలి వెంకటేశ్వరరావు లీలావతి ఆకిలి రవి ప్రసాద్ జ్యోతిర్లక్ష్మి ఆకిలి రాంబ్రహ్మం సుబ్బమ్మ మురళి ప్రసాద్ విమల దంపతుల్లో ఉభయకర్తలుగా వసంతోత్సవ కార్యక్రమం 17వ తేదీ రూపినేని వెంకటేశ్వర్లు నాయుడు మాధవి దంపతులు ఉభయకర్తలుగా స్వామి వారి ఏకాంత సేవ కార్యక్రమాలు నిర్వహింపబడతాయని తెలియజేశారు. కావున భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆయన కోరారు.

# బాడీ బిల్డింగ్ చాంపియన్ షిప్ గోడ పత్రికలు ఆవిష్కరణ

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని ముసునూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మిస్టర్ విక్రమ సింహపురి స్ట్రీమెన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ 2025కు సంబంధించిన గోడపత్రికను ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ జూన్ 22వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటల నుండి కావలి పట్టణంలోని బృందావనం కాలనీ కళ్యాణ మండపం లో నిర్వహిస్తారని తెలిపారు. వ్యాయామంలోనే నవజీవన ప్రమాణాలు చిగురిస్తాయని, క్రమశిక్షణ మన జీవనాన్ని మారుస్తుందని, వ్యాయామం మన జీవితాన్ని మారుస్తుందన్నారు. మనిషి జీవితంలో ఆరోగ్యం ఎంత ముఖ్యమో ఆరోగ్యం మన సొంతం కావాలంటే మనం నియమ నిష్టలతో – ప్రణాళికా బద్ధంగా ఆహారం వ్యాయామం కొనసాగించడం ద్వారా అందమైన శరీర సౌష్టవం-ఆరోగ్యకరమైన జీవనంతో ముందుకు కొనసాగి జీవన ప్రమాణాలు పెరిగి ఉల్లాసంగా జీవితాన్ని సాగించగలమన్నది యదార్ధ సత్యమన్నారు. ఎవ్వరైనా డబ్బు సంపాదించటం తేలికే కానీ ఆరోగ్యాన్ని పొందటం అంత తేలికైన పనికాదన్నారు. కఠోరదీక్ష-సమయపాలనతో కూడిన వ్యాయామంతో అది సుసాధ్యమన్నారు. వ్యాయమంతో వచ్చే ఆరోగ్యం వల్ల చక్కటి



శరీర సౌష్టవం కలిగి మనసు ఉల్లాసంగా ఉత్తేజంగా ఉండి ఎటువంటి అనారోగ్యాలను దరిచేరనివ్వదన్నారు. ప్రతి మనిషికి నేను ఫిట్‌గా ఉన్నాను అనే భరోసా కల్గిస్తున్నది వ్యాయామం ఒక్కటే అని తెలిపారు. వ్యాయామం – ఆరోగ్యం నినాదంతో జూన్ 22న కావలి పట్టణంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వ్యాయామ ప్రదర్శన కనువిందు చేయబోతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె.మాధవరెడ్డి, ఆర్గనైజర్స్ సెక్రటరి బి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

# తల సేమియా డే సందర్భంగా ముందస్తు వేడుకలు





**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటిలో తలసేమియా డేను పురస్కరించుకొని బుధవారం ముందస్తు వేడుకలను నిర్వహించారు. నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ వాకాటి విజయకుమార్‌రెడ్డి సూచలన మేరకు తలసేమియా కోసం కలిసి సంఘాలను ఏకం చేయడం, రోగులకు ప్రాధాన్యత ఇవ్వడం అనే అంశం మీద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా రెడ్ క్రాస్ నెల్లూరు జిల్లా శాఖ వైస్ ఛైర్మన్ చామర్తి జనార్ధన్ రాజు, కోశాధికారి సురేష్ కుమార్ జైన్, డాక్టర్ రమ్య, డాక్టర్ హరిత విచ్చేయడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి రెడ్ క్రాస్ ఫౌండేర్ హెన్రి డ్యూనాంట్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తలసేమియా బాధిత చిన్నారులకు రక్త మార్పిడి, వివిధ సేవలలో భాగంగా ఏడాదికి 1500 యూనిట్ల రక్తాన్ని, రెడ్ క్రాస్ ఉచితంగా అందిస్తుందని డాక్టర్ రమ్య తెలిపారు. తల సేమియా బాధిత చిన్నారులు వారి వైకల్యాన్ని అధిగమించి, అందరి చిన్నారుల్లా సాధారణ జీవితం గడపాలనే ఉద్దేశంతో సంకల్ప ఫౌండేషన్ సహకారంతో రెడ్ క్రాస్ ద్వారా వారికి 25 నుంచి 40లక్షలు ఖర్చయ్యే బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సను ఉచితంగా చేయిస్తున్నామని తెలిపారు. తలసేమియా కన్వీనర్ డాక్టర్ ఎస్.సీత మాట్లాడుతూ.. ఇప్పటివరకు 8మంది చిన్నారులకు బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్సను విజయవంతంగా నిర్వహించి వారిని తలసేమియా రహితులుగా మార్చి రెడ్‌క్రాస్ వారికి మరో జన్మను ప్రసాదించారు. చిన్నారులకు బోన్ మ్యారో చికిత్సలు అందించేందుకు రెడ్‌క్రాస్ ఎల్లవేళలా ముందుతుందని తెలియచేసారు. ఈ కార్యక్రమమున వచ్చినటువంటి వారందరికి మహా యాగ హెల్పింగ్ సొసైటీ వారు భోజన సదుపాయాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ తలసేమియా కో కన్వీనర్ ఎస్.కె.పర్వీన్, సెక్రటరీ పి.మస్తానయ్య, రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వరప్రసాద్, స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపాల్ పి.గురునాథం, మైథిలి స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.శశిప్రియ, రెడ్‌క్రాస్ మెంబర్స్, రెడ్‌క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ట్రేడ్ అండ్ టెర్మినల్ బిల్డింగ్ నందు మాక్ డ్రిల్

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** అదాని కృష్ణపట్నం పోర్టు భూభాగం ట్రేడ్ అండ్ టెర్మినల్ బిల్డింగ్ నందు బుధవారం సాయంత్రం మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ఈ సందర్భంగా అత్యవసర పరిస్థితుల్లో అసాంఘిక కార్యకర్తలు, ఉగ్రవాదుల దాడులు జరిగే అవకాశం ఉన్న సమయంలో తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు పట్ల ఐదు అంశాల పైన ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఏఆర్ స్పెషల్ పార్టీ, కృష్ణపట్నం పోర్టు పోలీస్ సర్కిల్, కృష్ణపట్నం పోర్ట్ అధికారులు, ఒడరేవు సిబ్బంది, ఫైర్ సిబ్బంది, పోర్ట్ సెక్యూరిటీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఫైర్ సర్వీసు, వైద్య ఆరోగ్యశాఖ విభాగాలకు 120 మంది అధికారులు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అత్యవసర సమయాల్లో శాశ్వత నిర్మాణాల్లోకి ఏ విధంగా ప్రవేశించాలి,కామా ఫ్లేస్ కన్సీల్మెంట్ మెథడ్ ను ఉపయోగించి దాడి చేసిన వారిపై ప్రతి దాడి ఏ విధంగా చేయాలి, బాధితులను వెంటనే ఎలా రక్షించాలి వారిని స్ట్రెచర్లలో అంబులెన్స్ వరకు తీసుకుపోయే విధానం ఏమిటి, బాధితులకు ప్రథమ





చికిత్స ఎలా అందించాలి, దాడుల సమయంలో వివిధ రకాల సైరన్ల అనగా లాంగ్ సైరన్, షార్ట్ సైరన్ గురించి మాక్ డ్రిల్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం వెంగళరావు నగర్‌లోని నవవికాస్ వద్ద, వెంగళరావు నగర్‌లోని శివాలయం సమీపంలోని వీర బ్రహ్మేంద్ర స్వామివారి దేవస్థానాల్లో జరిగిన వీర బ్రహ్మేంద్ర స్వామివారి ఆరాధన మహోత్సవాల్లో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలకు ఉండాలని కోరుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొగిలి కల్లయ్య, పోతుగంటి అలేఖ్య, పొట్లూరి శ్రీనివాసులు, శానం హరి, నాయుడు రాంప్రసాద్, తిరివీధి ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఆధార్‌కార్డు నందు ఏవైనా చేర్పులు మార్పులు ఉన్నట్లయితే వెంటనే మార్పు చేయించుకోవాలని ఎంపీడీవో కే శ్రీనివాసరెడ్డి తెలిపారు. అంతేకాకుండా కొత్తగా 0 నుండి 7 సంవత్స రాల చిన్నారులకు అవసరమైన ఆధార్ కార్డులను కూడా పొందవచ్చు అన్నారు. ఆధార్ కార్డు వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం గుండె మడకల సచివాలయం వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఈ ఆధార్ కేంద్రాలు పనిచేస్తున్నాయని మీకు అవసర మైన ఆధార్ కార్డులను ఈ కేంద్రాల ద్వారా పొందవచ్చని ఆయన తెలిపారు.

### సోమిశెట్టి మసూదన్ కుటుంబాన్ని పరామర్శించిన

## స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు



**కావలి, మేజర్‌న్యూస్ :** దాడిలో మృతి చెందిన సోమిశెట్టి మధుసూదన్ కుటుంబాన్ని బుధవారం వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నిర్వాహకులు, గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ బాషా ఆధ్వర్యంలో వారి గృహానికి వెళ్లి మొదటిగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన మధుసూదన్ రావు చాలా సౌమ్యుడని సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ తను తను బిడ్డల్ని చక్కగా చూసుకుంటూ, వేసవి సెలవులకు విహారయాత్రకి వెళ్లడం జరిగింది. విహారయాత్రలు అనుకొని సంఘటన జరగడం మధుసూదన్ రావు ప్రాణాలు కోల్పోవడం, వారు లేని లోటు ఆ కుటుంబానికి ఎవరు తీర్చలేరని వారు తెలిపారు. అలాగే వాళ్ళ తల్లిదండ్రులను పలకరించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని విధాల ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య, డాక్టర్ రమణయ్య, ముస్లిం మైనార్టీ మొఘల్బలీం బేగ్ దిలీప్ కుమార్ ఎం.వి.ప్రసాద్ రావు దామా, బాషా, రమేష్ పొట్లూరు మస్తానయ్య,ఎం. మాలకొండ రెడ్డి, శారద విశ్రాంతి ఉద్యోగి, ప్రభాకర్, దేవరకొండ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తీగలు తగిలి గేదెల మృతి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం బుక్కా పురం గ్రామంలో విద్యుత్తు తీగలు తగిలి రెండు గేదెలు మృతి చెందాయి. మండలంలో మంగళవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన కురిసిన వర్షంతో విద్యుత్ తీగలు తెగిపడిపోయాయి గ్రామంలోని కాటం శ్రీనివాసులు రెడ్డి, పాలిమేరు మల్లికార్జునలకు చెందిన గేదెలు ఉదయాన్నే పొలానికి వెళుతుండగా తెగిన విద్యుత్ తీగల తగిలి అక్కడికక్కడే గేదెలు మృతి చెందాయని వారు తెలిపారు. తమ జీవనాధారానికి ముఖ్యమైన గేదెలు మృతి చెందడంతో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ గేదెలు సుమారు 1,60,000 విలువ ఉంటుందని వారు తెలిపారు. అకాల వర్షానికి గురై గేదెల మృతి చెందడంతో ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోండి

## కమిషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతి 14 రోజులకు ఒకసారి ఫాగింగ్ ప్రక్రియను అమలు చేస్తూ, ఆయిల్ బాల్స్ పిచికారి, గంబుజియా చేప పిల్లల పెంపకం తదితర కార్యక్రమాలతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ వైఓ నందన్ సూచించారు. నెల్లూరు నగరపాలక సంస్థ పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పి.నారాయణ సూచనల మేరకు హ్యాండ్ ఫాగింగ్ మెషిన్ల ద్వారా ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 7 గంటల వరకు మాత్రమే ఫాగింగ్ ప్రక్రియను అన్ని డివిజన్లలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిపే ఫాగింగ్ ప్రక్రియ పూర్తి వివరాలను కార్యాలయంలోని ఉన్నతాధికారులకు తప్పనిసరిగా నివేదికలను నివేదించాలని కమిషనర్ సూచించారు. దోమల నివారణ కోసం చేపడుతున్న ఫాగింగ్ ప్రక్రియలో శానిటేషన్ మేస్త్రీలు విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సచివాలయం పరిధిలోని ఫాగింగ్ మిషన్ మరమ్మతులకు గురైతే సమీప సచివాలయం నుంచి మిషన్ను తీసుకుని, సమయానుకూలంగా వినియోగించుకుంటూ క్రమం తప్పకుండా అన్ని డివిజన్లలో ఫాగింగ్ ప్రక్రియ చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులతో పాటు డ్రైను కాలువల్లో దోమల నివారణ మందు పిచికారీ చేయాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు తీసుకొని విషయంలో నగర ప్రజలకు అవగాహన కల్పించి కనెక్షన్లు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి యజమానులకు నోటీసులు జారీ చేయాలని, యజమానుల ఖర్చుతో స్థలాలను శుభ్రం చేయించి, ఖాళీ స్థలం పన్ను వసూలు చేయాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నేటి యువతకు దశ దిశ నిర్దేశించే మహోన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అల్లూరి సీతారామరాజు జాతీయ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి రమాదేవి అన్నారు. సీతారామరాజు వర్ధంతి సందర్భంగా బుధవారం నెల్లూరు మద్రాస్ బస్టాండ్ వద్ద బిజేఎంఎం ఆటో యూనియన్ నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అల్లూరి సీతారామరాజు స్వతంత్ర పోరాటంతో పాటు మన్యంలో చైతన్యం కలిగించిన మహోన్నత వ్యక్తిని ఆమె కొనియాడారు. భారతదేశంపై పాకిస్తాన్ టెర్రరిస్ట్ చేసిన దాడికి బదులుగా మన సైన్యం ప్రతికార తీర్చుకుందని టెర్రరిస్ట్ శిబిరాలను నేలమట్టం చేసిందని ఈ దాడిలో కేవలం టెర్రరిస్టు శిబిరాలను మాత్రమే ధ్వంసం చేయడం జరిగిందన్నారు. సైన్యానికి ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా మన ప్రభుత్వం ముందు జాగ్రత్తగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు. అందుకు భారత సైన్యాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని నీకి భారతీయులు పూర్తి సహకారం అందిస్తారన్నారు. అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితోనే యువత విద్యార్థులు దేశ అభివృద్ధి కోసం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జయప్రకాష్ ఆటో సంఘం అధ్యక్షులు రమణయ్య. చంటి, జనార్ధన్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైను కనెక్షన్లను వేగవంతం చేయండి : కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరవ్యాప్తంగా జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ ఇంటింటి కనెక్షన్ల, వాటర్ సప్లయ్ పనులను వేగవంతం చేసి, కాలుష్యరహిత నెల్లూరు నగరానికై తోడ్పడాలని కమిషనర్ నందన్ అధికారులకు సూచించారు.నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, మెగా, ఎల్ అండ్ టి కంపెనీ ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి.నారాయణ ఆలోచనల మేరకు ప్రజలపై భారం పడకుండా భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లను కేవలం ఒక్క రూపాయికే అందిస్తున్నామని తెలిపారు. భూగర్భ డ్రైనేజీ ఇంటింటి కనెక్షన్లను నిర్దేశించిన ప్రతిరోజూ లక్ష్యాలను ఎల్ అండ్ టి, మెగా సంస్థ ప్రతినిధులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ ద్వారా నగరవ్యాప్తంగా పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రణాళిక బద్ధంగా నిర్వహించగలమని కమిషనర్ తెలియజేశారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ విధానంతో దోమలు లేని పర్యావరణహితమైన సుందర నగరాన్ని నిర్మించుకోగలమని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో ఓ.ఎస్.డి. రామకృష్ణ, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, డీఈ లు రఘురాం, ముజాహిదీన్, మెగా, ఎల్ అండ్ టి కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంద కృష్ణ మాదిగకు సత్కారం : టీడీపీ



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నెల్లూరుకి విచ్చేసిన సందర్భంగా బుధవారం మధ్యాహ్నం 25వ డివిజన్ బుజ బుజ నెల్లూరుకి విచ్చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని ముందుకు తీసుకుని వెళ్లి వర్గీకరణను సాధించిన మందకృష్ణ మాదిగను శాలువాతో ఘనంగా సత్కరించారు. వర్గీకరణంతో మాదిగ బిడ్డలకు ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. సందర్భంగా వారు పలు అంశాలను మాట్లాడుకున్నారు.

## రోడ్డుకిరువైపులా టిఫిన్ బండ్లతో ట్రాఫిక్ జామ్



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రధాన రహదారుల వెంబడి వున్న టిఫిన్ బండ్ల దగ్గర నిత్యం గంటల తరబడి ట్రాఫిక్ జాం అవుతుంది. ముఖ్యంగా జమునా సినిమా హాలు దగ్గర, ఎల్ఐసీ ఆఫీస్ ఎదురుగా ఈ సమస్య ఎక్కువగా వుంది. టిఫిన్ బండ్లకు తోడు పానీపూరి బండ్లు అధికమవడంతో ఈ సమస్య తీవ్ర రూపం దాల్చింది. టిఫిన్ కోసం, పానీపూరీ కోసం వచ్చే వాహనదారులు తమ వాహనాలను రోడ్డుకడ్డంగా పెట్టేస్తున్నారు. అందులో ఒకటి రెండు వాహనాలైతే పర్వాలేదు కానీ డజన్ల కొద్ది వాహనాలు ఒకేసారి ఒకేచోట ఆపుతుండడంతో భారీ వాహనాలు వెళ్లడానికి నానాయాతనలు పడాల్సి వస్తోంది. దాంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగి, ప్రయాణీకులు అసహనానికి గురవుతున్నారు. టిఫిన్ బండ్లు, పానీ పూరి బండ్లు రోడ్డు మార్జిన్‌లో కాకుండా లోపలికి పెట్టుకునే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ పై దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్రుని ఆరాధన ఉత్సవాలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని విరాట్ నగర్ నందు వేంచేసియున్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకములు పూజా కార్యక్రమంలో జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి పునీతులయ్యారు. శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు కర్నూలు జిల్లా బనగానపల్లెలో గరిమిరెడ్డి అచ్చమ్మ ఇంటిలో గోవుల కాపరిగా ఉండి రవ్వలకొండలో గుహలో ఉండి కాలజ్ఞానం రచిస్తూ అచ్చమ్మకు జ్ఞానాన్ని ప్రసాదించాడని చెబుతారు. మధ్యాహ్నం గొప్ప అన్నదాన కార్యక్రమం జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## హత్య కేసులో 8 మంది నిందితులు అరెస్టు



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాలెం మండలం పోలి నాయుడు చెరువు గ్రామంలో జరిగిన హత్య కేసులోఎనిమిది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. బుచ్చి సీఐ శ్రీనివాసరెడ్డి మీడియ సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ.. షేక్ రఫీ గ్రామంలో వ్యవసాయంచేసుకొని జీవనం సాగిస్తుంటారు. అయితే అదే గ్రామానికి చెందిన దాదాసాహెబ్ రఫీకు మధ్య గత 20 సంవత్సరాలుగా ఆధిపత్య పోరు నడుస్తుందని చెప్పారు. గతంలో గొడవలు జరిగి దాదా సాహెబ్ వర్గం మీద బుచ్చి స్టేషన్లు కేసులు కూడా పెట్టినట్లు. అందులో భాగంగా జనవరి నెలలోజరిగిన వల్లి దర్గా గంధ మహోత్సవ సమయంలో కూడా వీరిమధ్య వివాదం జరిగినట్లు వెల్లడించారు. పాత కక్షలతో పాటు ఆధిపత్యం పోరు కోసమే షేక్ రఫీని నాగయ్య గుంట వద్ద కర్రలతో కొట్టి కత్తితో పొడిచి దారుణంగాచంపారని అన్నారు. రఫీ భార్య రసూల్ బి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాముటీమ్‌గా విభజింపబడి నిందితుల కోసం గాలించామన్నారు. నిందితులను పోతిరెడ్డి పాలెం వారాధి సెంటర్ వద్ద అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అరెస్టు చేసిన 8మందిని రిమాండ్ కుతరలిస్తున్నట్లు తెలిపారు. నిందితులకు ఆశ్రమం ఇచ్చిన వారిపై కూడా కేసు నమోదు చేసి వారిని కూడా అరెస్ట్ చేసామని అన్నారు.

# జర్నలిస్టులు, కళాకారుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రింట్, ఎలక్ట్రానిక్, ఇతర మీడియా జర్నలిస్టులు, కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ప్రాంత జర్నలిస్టులు, కళాకారులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టులను అత్యంత నిర్లక్ష్యం చేసిందని, ఏడాది పాడు అక్రిడేషన్ కార్డులు ఇవ్వలేదని, తీరా చూస్తే ఒక్కో నియోజకవర్గంలో ఒక పత్రికకు రెండు అక్రిడేషన్లు మాత్రమే ఇచ్చేలా నిర్ణయించారని, గ్రూప్ ఇన్సూరెన్స్, హెల్త్‌కార్డుల విషయంలో కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, జర్నలిస్టులకు ఇంటి నివేశనస్థలాలు ఇచ్చేలా ఒక జివో గత ప్రభుత్వం ఇస్తూ సవాలక్ష ఆంక్షలు పెట్టడంతో ఒక్కరికీకూడా స్థలం రాలేదు. అప్పట్లో తెలుగుదేశం నాయకుడు జర్నలిస్టులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని, తాము అధికారంలోకి వస్తే వారి సంక్షేమానికి ప్రత్యేకంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కాగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్నా అక్రిడేషన్లు రెన్యువల్ చేస్తున్నారే తప్ప నూతన జివో ఇంకా విడుదల చేయలేదు. ప్రభుత్వం సమాజంలో ప్రజలుగా, ఓటర్లుగా ఉన్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అన్ని వర్గాలకు సంక్షేమపథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం జర్నలిస్టుల అక్రిడేషన్లు, ఇంటినివేశనస్థలాలు, గ్రూప్ఇన్సూరెన్స్, హెల్త్‌కార్డులు, పెన్షన్‌లు తదితర అంశాల్లో వెంటనే దృష్టి సారించాలని వారంతా కోరుతున్నారు. ఇక కళాకారుల విషయానికొస్తే రంగస్థల,జానపద, పండిరిభజనల,తోలుబొమ్మలాటల, వీధిభాగవతంల కళాకారుల సంక్షేమాన్ని గత ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వమైనా తగు చర్యలు తీసుకోవాలని ఆత్మకూరు ప్రాంతంలోని కళాకారులసంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. గత ప్రభుత్వం వద్ద ఎంతగా మొరపెట్టుకున్నా వృద్ధకళాకారులకు పెన్షన్లు, ఆర్టీసీబస్సుల్లో రాయితీ, కళాకారులకు గుర్తింపుకార్డుల మంజూరు, దేవాలయాల్లో, ఆధ్యాత్మికకేంద్రాల్లో ప్రదర్శనలకు అవకాశం ఇవ్వకపోగా రంగస్థల వృత్తికళాకారులకు బ్రతుకుదెరువుగా ఉన్న చింతామణి నాటక ప్రదర్శనను నిషేధించారని వారు ఆవేదనతో తెలిపారు. గతంలో 15సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లాలో 560మందికి మాత్రమే వృద్ధకళాకారుల పెన్షన్ మంజూరు చేశారని, అనంతరం ఎంతగా మొరపెట్టుకున్నా 60సంవత్సరాలు దాటిన అర్హులు వందలాదిమంది ఉన్నా వారికి పెన్షన్ మంజూరు చేయలేదన్నారు. చింతామణినాటక ప్రదర్శనపై విధించిన నిషేధం రద్దుచేయాలని అరిచిగీపెట్టినా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టిచుకోనకుండా పెడచెవినపెట్టిందన్నారు. కళాకారులకు గుర్తింపుకార్డులంటూ దరఖాస్తున్న స్వీకరించిన గత ప్రభుత్వం కార్డులివ్వనేలేదన్నారు. వయసుమీరిన అర్హులైన కళాకారులకు పెన్షన్లు మంజూరుచేయాలన్నా జిల్లాపౌరసంబంధాలశాఖకు దరఖాస్తులు చేసే అవకాశం కూడా గత ప్రభుత్వం ఇవ్వలేదని వారు ఆవేదనతో తెలిపారు. గుర్తింపు కార్డులుంటే ఏదేని ప్రదర్శనలకు వెళ్ళే సమయంలో ఎవరూ అడ్డుకొనకుండా ఉంటుందని భావించినా ఆకార్డులు ఇవ్వలేదన్నారు. ప్రదర్శనలకోసం వివిధ ప్రాంతాలకు ప్రయాణాలు చేయాల్సి ఉన్నందున ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని కూడా కోరినా పట్టించుకోలేదన్నారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా కళాకారుల వృత్తి ప్రాధాన్యతగా అర్హులందరికీ పెన్షన్లు మంజూరు చేయాలని, అందరు కళాకారులకు గుర్తింపు కార్డులివ్వాలని, ఆర్టీసీ బస్సుల్లో రాయితీ ఇవ్వాలని, కళాప్రదర్శనలే వృత్తిగా నమ్ముకొని సరైన అవకాశాలు లేక ఇబ్బందిపడుతున్నందున కళాకారుల ప్రదర్శనలకు దేవాలయాలు, ధార్మికసంస్థల్లో అవకాశం కల్పించాలని వారు నేటి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తామూ ప్రజలమేనని, ఓటర్లమేనని, తాము కూడా ప్రజాప్రతినిధులను ఎన్నుకున్నామని, అన్నివర్గాల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేస్తున్న ప్రభుత్వం కళాకారులను కూడా ఆదుకోవాలని, తమ సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని వారంతా కోరుతున్నారు.

# అభివృద్ధికి నిధులు తేవడంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దిట్ట

- 339 అభివృద్ధి పనులను 60 రోజుల్లో పూర్తి చేసిన ఘనత కోటంరెడ్డిదే
- వరుసగా మూడుసార్లు హ్యాట్రిక్ విజయం సాధించారు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధికి నిధులు తేవడంలో కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దిట్టని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని గాంధీనగర్ నుండి డైకాస్ రోడ్డు వరకు 2 కోట్ల 67లక్షలతో రోడ్డు సెంట్రల్ లైటింగ్, డివైడర్ పనులకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డితో కలిసి ఆనందల్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నుంచి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మూడుసార్లు ఎమ్మెల్యే కావడం గొప్ప విషయమన్నారు. 339 అభివృద్ధి పనులను కేవలం 60 రోజుల్లో పూర్తి చేయడమంటే చిన్న విషయం కాదు ఆ ఘనత కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నో దశాబ్దాల తర్వాత తాను ప్రాతినిధ్యం వహించిన ఒకప్పటి రాపూరు నియోజవర్గం నేటి నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అడుగిడిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి స్థానిక ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. రాజకీయాలంటే నిరంతర విద్య మాదిరియేనని, సమాజం యొక్క ఆలోచన విధానాన్ని అర్థం చేసుకుంటేనే విజయం సాధ్యమవుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని చిత్తశుద్ధి కలిగిన అపార అనుభవం కలిగిన నేత ఉండడంతో అభివృద్ధి పనులు ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. అదేవిధంగా మన పొరుగు దేశం తీవ్ర అప్పుల పాలై, అచేతన వ్యవస్థలో ఉండి ఉగ్రవాదాన్ని భారతదేశం పైకి ఉసిగొల్పిన ప్రస్తుత తరుణంలో ప్రజలందరూ దేశ రక్షణకై ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిలకు తమ సంపూర్ణ సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భాను శ్రీ, నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, రంగ మయూర్ రెడ్డి, గిరి నాయుడు, కార్పొరేటర్ చెక్కాఅహల్య, ఇరిగేషన్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మమతారెడ్డి పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల ఉద్యమం ఫలించేనా..

● అమలుకునోచుకోని నాటి వైసిపి సర్కారు హామీలు ● నేటి టిడిపి హామీలపై ఎదురుచూపులు






అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా (ఫైల్‌ఫోటో)

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నియమాలమేరకు విద్యార్హతలు కలిగి, ఇంటర్వ్యూల్లో నెగ్గి అంగన్‌వాడీ కార్యకర్తలుగా నామమాత్రపు గౌరవ వేతనంతో నియమితులై దశాబ్దాలతరబడి కొనసాగుతుండగా వారికి కనీస వేతనాలు లభించే పరిస్థితి కానరావడంలేదు. 500రూపాయలతో ప్రారంభమైన అంగన్‌వాడీ కార్యకర్తలు, 250రూపాయలతో ప్రారంభమైన అంగన్‌వాడీ సహాయకులకు తరచూ ఉద్యమాలు సాగించగా అప్పుడప్పుడూ ప్రభుత్వాలు కొద్దికొద్దిగా వేతనాలు పెంచి నేడు అంగన్‌వాడీ కార్యకర్తలు 11500 రూపాయలు, సహాయకులు 7000రూపాయల గౌరవవేతనం పొందుతున్నారు. పూర్తిసమయం కేటాయించి చిన్నారులకు పూర్వప్రాథమిక విద్యను అందిస్తూ గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు కనీసవేతనాలు కూడా లభించడంలేదంటూ 2023 డిసెంబర్ 12వ తేదీ నుండి 2024 జనవరి 24వ తేదీ వరకు నిరవధికసమ్మె చేశారు. ధర్నాలు చేశారు. వివిధరకాల నిరసనలు చేశారు. వైసిపి మినహా అన్ని రాజకీయ పార్టీలు, వివిధ ప్రజాసంఘాలవారు మద్దతిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఉద్యమం కొనసాగింది. అయితే అప్పటి వైసిపి ప్రభుత్వం అనేకరకాలుగా వారిని బెదిరించారు. నోటీసులిచ్చారు. ఉద్యోగాలు తొలగిస్తామంటూ షోకాజ్‌నోటీసులిచ్చారు. సచివాలయసిబ్బందితో అంగన్‌వాడీకేంద్రాలు నిర్వహిస్తామంటూ తాళాలు కూడా పగులగొట్టించారు. వారందరి ఉద్యోగాలు తొలగించి కొత్తవారిని నియమించుకునేలా నోటిఫికేషన్లు కూడా సిద్ధం చేశారు. దీర్ఘకాలింగా సంఘటితమైన అంగన్‌వాడీలు 43రోజులపాటు సమ్మెచేసి సంక్రాంతి,క్రిస్మస్ పండుగలను సైతం లెక్కచేయకుండా శిబిరాల్లోనే ఉన్నారు. పలుదపాలు అప్పటి వైసిపి ప్రభుత్వం ఉద్యమనేతలతో చర్చలు జరపడం, విఫలం కావడంతో 42వ రోజుకు సమ్మె చేరిన సందర్భంగా ప్రభుత్వం తమ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా ఉద్యమనేతలతో చర్చలు జరిపి కొన్ని హామీలిచ్చారు. అంగన్‌వాడీల వేతనాలు పెంచాలని, 26వేలరూపాయల కనీసవేతనాలివ్వాలని, మినీఅంగన్‌వాడీలను మెయిన్‌లుగా మార్చాలని, పెన్షన్ అమలు చేయాలని, గ్రాట్యుటీ ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ సంక్షేమపథకాలు వర్తింపజేయాలని, రిటైర్‌మెంట్‌బెనిఫిట్ 5లక్షలరూపాయలకు పెంచాలని, అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకురాలు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని, యాప్‌లబెడద తొలగించి ఒకే యాప్ అమలు చేయాలని తదితర డిమాండ్లతో వారు దీర్ఘకాలిక ఉద్యమం సాగించారు.

### అమలుకాని వైసిపి హామీలు

చర్చలద్వారా అప్పటి వైసిపి ప్రభుత్వం కొన్ని హామీలివ్వగా జివోలిచ్చామన్నారే తప్ప అమలుకు నోచుకోలేదు. గ్రాట్యుటీ ఇస్తామని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ కార్యకర్తలకు 50వేలనుండి 1.2లక్షలకు పెంచుతామని, సహాయకులకు 40వేలనుండి60వేలకు పెంచుతామని, రిటైర్‌మెంట్ వయసు 60నుండి 62సంవత్సరాలకు పెంచుతామని టిఏ,డిఏలు చెల్లిస్తామని హామీలిచ్చి ఆమేరకు జివోలిస్తున్నామని ప్రకటించారు. కనీసవేతనం, వేతనాల పెంపు విషయమై మాత్రం ఎలాంటి హామీ ఇవ్వలేదు. అయితో వారు ఈ ఉద్యమం అనంతరం 5నెలలు అధికారంలో ఉన్నా ఇచ్చిన హామీలను అమలుచేయకుండా నిర్లక్ష్యం చేశారని వారంతా వాపోతున్నారు.

### టిడిపి హామీలపై ఎదురుచూపులు

నాటి సమ్మె సందర్భంగా మద్దతిచ్చిన తెలుగుదేశం అధినేతలు నారాచంద్రబాబునాయుడు, నారాలోకేష్‌బాబు తదితరులు అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులను వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామని, వారి న్యాయమైన కోర్కెలను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీలిచ్చారు. నాలుగురోజుల క్రితం మహిళా,శిశు సంక్షేమశాఖా మంత్రి గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు న్యాయం చేస్తామన్నారు. అయితే ఏమేరకు న్యాయం చేస్తారు, ఏ కోర్కెలను ఆమోదిస్తారో స్పష్టం చేయలేదు. అయినా తెలుగుదేశం పాలకులపై నమ్మకం ఉందని, తమకు తప్పకుండా న్యాయం చేస్తారంటూ అంగన్‌వాడీలు పేర్కొంటూ ప్రభుత్వ నిర్ణయాలకోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారు. మరి అంగన్‌వాడీలకు ఎలాంటి ప్రయోజనాలను ప్రభుత్వం కల్పిస్తుందో చూడాల్సి ఉంది.

# మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డిపై ధ్వజమెత్తిన తెలుగు తమ్ముళ్లు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించి టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మధుబాబు నాయుడు, తిరివీది ప్రసాద్, దేవరకొండ శ్రీను, సిద్దు తదితరులు మాట్లాడుతూ.. గత కేంద్ర మంత్రి వెంక్య నాయుడు సహకారంతో 2019లో కావలి పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు 100కోట్ల రూపాయలతో అమృత్ పథకం మంజూరు చేసిన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఏప్రిల్ 11 2020 పైలాలను నామ రూపాలు లేకుండా శిధిలాలు కూడా కనపడ కుండా వైసిపి నాయకులు కొంతమంది విలేక రులు చేయడం జరిగిందని వారు తెలిపారు. తెలిపారు. పైలాన్ కూల్చిన విలేకరులపై కేసులు పెట్టకూడదా విలేకరులు అయితే కేసులో ఉండవా అని ప్రశ్నించారు. పైలాన్ ధ్వంసం చేసింది నిజమా.. కాదా.. దాంట్లో మీ ప్రభావం ఉందా.. లేదా.. దర్యాప్తు జరగకుండానే కేసు మూసివేసింది మీరు కాదా.. అని వారు ప్రశ్నించారు. 2019- 24 మధ్యకాలంలో కావలి లో అసలు భారత రాజ్యాంగం నడిచిందా.. అని ప్రశ్నించారు. దళితులపై విలేకరులపై సామా న్యులపై దాడులు చేయించింది మీరు కాదా.. అని ప్రశ్నించారు. ప్రశ్నించిన అనేకమంది టీడీపీ నాయకులపై అనేక కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం.. అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ నాయకులపై ఉన్న అక్రమ కేసులు వైసిపి నాయకులు పై ఉన్నాయా.. అని ప్రశ్నించారు. వ్యవస్థలన్నీ నిలువలను చేశారని, ఒక చీకటి అధ్యాయం అని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి మాటలాడడం చూస్తే ప్రజలు హాశ్చర్యపోతు న్నారని మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డికి డబ్బే ముఖ్యమని వారు తెలిపారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కావలికి చేసిన అభివృద్ధి ఏమిటి అని మండిపడ్డారు. పోలీస్, రెవెన్యూ, రిజిస్ట్రేషన్ కార్యాల నుండి డబ్బులు వసూలు చేసిన ఘనత కూడా ప్రతాపరెడ్డి తెలిపారు. కూటమిపాలనలో పది నెలల్లోని అవినీతి జరుగుతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని తెలిపారు. కావలి పట్టణ ప్రజలు ఎమ్మెల్యే కావ్యకు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ప్రతివార్డులో పర్యటించి స్థానిక ఆ సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత విమర్శలు మాని కావలి అభివృద్ధికి సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండలం అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, హజరత్, కిరణ్, అక్కిలి గుంట సూర్య ప్రకాష్ అభిసాగర్, ఆళ్ళ శీను, ఆన్సర్, ఖమర్ బాబు, పైడి శ్రీహర్ష, అల్తార్ తదితరులు పాల్గొన్నారు.

### పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థలుపై ఆపరేషన్ సింధూర్

# భారత సైన్యానికి సెల్యూట్ : జడ్పీ చైర్ పర్సన్ దంపతులు

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** భారత మాతా కి జై,వందే భారత్ భారత సైన్యానికి జై జవాన్ అంటూ హార్ట్ ఫుల్ సెల్యూట్ చేసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, వైసీపీ నెల్లూరు రూరల్ సమన్వయకర్త ఆనం విజయ కుమార్‌రెడ్డి ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా నిన్న రాత్రి పాకిస్తాన్‌లోని 9 ఉగ్ర స్థావరాలపై జరిపిన వైమానిక దాడులను స్వాగతించి హర్షం వ్యక్తపరుస్తూ భారతీయ సైన్యాన్ని అభినందిం చారు. వారికి జై జవాన్ అంటూ హార్ట్ ఫుల్ సెల్యూట్ చేసిన జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, మాజీ ఎన్‌డీసీసీబీ చైర్మన్, నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గం చింతా రెడ్డిపాలెంలోని వారి నివాసం నందు మాట్లాడుతూ.. పహల్గాంలో టూరిస్టులు 26 మంది పైన ఉగ్రవాదులు చేసిన దాష్టికానికి సరైన సమాధానం ఇచ్చిన భారత సైన్యం అని కొనియాడారు. అదేవిధంగా మన భారత సైన్యం దేశ సత్తాను చాలా ధీటుగా చాటింది అని భారత సైన్యం చర్యలు అభినందనీయమని ప్రతి ఒక్క భారతీయుడు కుల, మత, రాజయాకీయాలకు అతీతంగా భారత సైన్యానికి అండగా నిలబడి వారి ధైర్యాన్ని మెచ్చుకోవాలని తెలియపరుస్తూ మన భారత సైన్యంని మనస్పూర్తిగా అభినందించారు.



# అల్లూరి సీతారామరాజుకు నివాళి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి ఛాంబర్ నందు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఇన్‌చార్జ్ డిఎంఅండ్ హెచ్ఓ ఖాదర్ వలీ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు భారత దేశ స్వాతంత్ర పోరాటములో వారు చేసిన కృషిని కొనియాడారు. డెమో కె.కనకరత్నం, డీపీఓ కె.రమేష్ బాబు, ఆఫీసు సూపరింటెండెంట్ విజయకుమారి పలువురు కార్యాలయ సిబ్బంది మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలతో నివాళులు అర్పించారు.

## శ్రీ త్రిపురాసుర అలంకారం



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం మూలాపేటలో స్వయంభుగా వెలసిన శ్రీ భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం నందు వసంతోత్సవంలో భాగంగా బుధవారం నాడు స్వామి వారు శ్రీ త్రిపురాసుర అలంకారం దర్శనం ఇచ్చినారు. ఈ కార్యక్రమంకు ఉభయకర్తలుగా కీర్తిశేషులు పంచేటి వెంకటేశ్వర్లు, గిరిజ జ్ఞాపకార్థం కుమారులు వ్యవహరించారు. ఈ వేడుకలు తిలకించడానికి భక్తులు భారీగా తరలి వచ్చినారు. దేవస్థానం వారు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించినారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.

# ఎంపీ వేమిరెడ్డి సహకారంతో జిల్లాలో మైన్స్‌కు మహర్దశ

- జిల్లాలో ఇప్పటికే 60 మైన్స్ వరకు తెరవబడ్డాయి
- త్వరలోనే మిగిలిన 14 మైన్స్ ప్రారంభం కానున్నాయి
- మూడేళ్ల క్రితం కార్జ్ కు చైనాలో మంచి ధర ఉండేది
- కొందరు కార్జ్ లో మట్టిగడ్డలు పెట్టి పంపడం వలన మార్కెట్ పడిపోయింది
- జిల్లాలో ఉన్న ఖనిజాలను జిల్లాలోనే వినియోగించేలా ఎంపీ ప్రణాళికలు
- చైనా తరహాలో జిల్లాలో కార్జ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టాలని ఎంపీ ప్రయత్నం
- ప్రాసెసింగ్ యూనిట్లు వస్తే.. యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి
- మైన్స్ పై చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవం
- మీడియా సమావేశంలో నెల్లూరు జిల్లా మైన్స్ యజమానులు స్పష్టం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో జిల్లాలో మైన్స్ కు మహర్దశ రానుందని నెల్లూరు జిల్లా మైన్స్ యజమానులు పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఓ హొటల్ వారు జిల్లాలో జరుగుతున్న మైన్స్ అంశాలపై మీడియాతో మాట్లాడారు. జిల్లాలో సుమారు వందేళ్ళుగా మైనింగ్ వ్యాపారం జరుగుతోందని అన్నారు. అప్పట్లో కార్జ్ కు పెద్దగా డిమాండ్ ఉండేది కాదన్నారు. గత కొన్నేళ్లుగా కార్జ్ వ్యాపారానికి డిమాండ్ పెరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో కొందరు దిబ్బలలో ఉండే కార్జ్ ను మట్టి నుంచి వేరుచేయకుండే చైనాకు పంపేవారని దీంతో మళ్లీ డిమాండ్ పడిపోయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వంలో జిల్లాలో ఉన్న మైన్స్ పై సర్వే నిర్వహించారని.. మైన్స్ యజమానుల సరైన వ్యాపార ధృవీకరణ పత్రాలు లేకపోవడం వంటి కారణాల వలన కొంత కాలం మూనింగ్ ఆపారని అన్నారు. ఇప్పటికే జిల్లాలో సుమారు 60 మైన్స్ ప్రారంభం అయ్యాయని.. త్వరలోనే మిగిలిన సుమారు 14 మైన్స్ కూడా ప్రారంభం అవుతాయని స్పష్టం చేశారు. జిల్లాలో ఉన్న మైన్స్ పూర్వ వైభవానికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగానే ఇప్పటి వరకు చైనాకు కార్జ్ ఎగుమతి చేస్తున్నామని.. అక్కడ కార్జ్‌ను ప్రాసెసింగ్ చేసి సోలార్ ప్యానెల్స్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తయారు చేస్తారని.. అటువంటి ప్రాసెసింగ్ ప్లాంటు జిల్లాలో ఏర్పాటు చేస్తే.. జిల్లాలో ఉన్న యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని.. రవాణా ఖర్చు కూడా తగ్గడం వలన మైన్స్ యజమానులకు మంచి జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలో ప్రాసెసింగ్ ప్లాంటు ఏర్పాటుపై ఇప్పటికే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చిస్తున్నారని అన్నారు. త్వరలోనే ప్రాసెసింగ్ ప్లాంటుకు సంబంధించిన అనుమతులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. మైన్స్ పై కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని.. మైన్స్ ప్రారంభం కాకపోవడానికి కేవలం సర్వే పూర్తి కాకపోవడమే అని వెల్లడించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో తమ మైన్స్ కు మంచి రోజులు వస్తున్నాయని మైన్స్ యజమానులు పేర్కొన్నారు.